

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 06, మార్చి 2024 | 16 పేజీలు


## రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు

-రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలి

-రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



మరిపెడ,ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికి రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం

16లో...



2వ పేజీలో

## వరంగల్‌లో 'బీఆర్ఎస్‌కు' బీటలు

**కాంగ్రెస్ గూటికి చేరిన సిట్టింగ్ కార్పొరేటర్లు**

**ఫలించిన మంత్రి కొండా దంపతుల వ్యూహం**

**వరంగల్ మునిసిపల్ పీఠం 'హస్త'గతం కోసం ప్రయత్నం**

**లోక్‌సభ ఎన్నికల వేళ వేగంగా మారుతున్న సమీకరణాలు**



ప్రభాతవార్త, వరంగల్ :

వరంగల్‌లో బీఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలింది. మంగళవారం బీఆర్ఎస్ గ్రేటర్ వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ మాజీ అధ్యక్షులు మంత్రి కొండా సురేఖ దంపతుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఫొటోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో గత మూడు రోజులుగా పార్టీ మారుతున్నారని ఊహగహణాలకు తెరపడింది. మరికొద్ది రోజుల్లో లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారిపోతున్నాయి. దీంతో రాజకీయ వలసలు ఊపందుకున్నాయి. ఈ క్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని బీఆర్ఎస్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, మాజీ అధ్యక్షులు కొండా మురళి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరు వరంగల్ మునిసిపల్‌లో బీఆర్ఎస్‌ను ఖాళీ చేయించి పీఠం 'హస్త'గతం చేసుకునేందుకు పావులు కదుపుతున్నారు.

**కారు దిగిందే వీరే..**

కారు దిగి కాంగ్రెస్ గూటికి వెళ్లిన వారిలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ 12వ డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత, 18వ డివిజన్ కార్పొరేటర్ పస్కుల బాబు 19వ డివిజన్ కార్పొరేటర్, రాజకీయాలకు అతీతంగా సంక్షేపథకాలుర్ ఓని భాస్కర్, 21వ డివిజన్ కార్పొరేటర్ పుర్కాన్, 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్, 24వ డివిజన్ కార్పొరేటర్ ఆకుతోట తేజస్వని శిరీష్, 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల



వివరాలు 2 లో..

## దేవతలకు కోట్ల.... కానుకలు

-కోట్లాదిమంది భక్తులకు దేవతల దీవెనలు

-మునుపెన్నడూ లేని విదంగా ఈ సారి పెరిగిన ఆదాయం

-భక్తులకు సౌకర్యాలను మెరుగుపరిచిన తీరు బాగుంది

-ఒడిదుడుకులు లేకుండా అంబురాన్నంటిన సంబురం

-పున్నమి వెన్నెల వలనే సమ్మక్క సారలమ్మల పండుగ మెరిసే

-రాష్ట్ర శిశు సంక్షేమం, పంచాయతీ రాజ్ శాఖమంత్రి సీతక్క

ఏటూరునాగారం (మేడారం) ప్రభాతవార్త :

కోట్లాది మంది భక్తులు హుండీల్లో వేసిన కానుకలు కోట్లలో మహిళలు కురిపించాయి. తెలంగాణ ప్రాంతం నుండే కాకుండా పొరుగు రాష్ట్రాలు, దేశవిదేశాల భక్తులు సందర్శించారు. ఈ సారి జరిగిన మహాజాతర అత్యంత వైభవంగా పెద్ద ఎత్తున జరిగింది. ఏర్పాట్లు కూడా భక్తులకు తగ్గట్టుగా చేశారు. ఎక్కడ లోటు లేకుండా చేయడం ఎంత మురిపంగా అనిపించింది. కోట్లాది మంది భక్తులు గద్దెల ప్రాంతమే కాకుండా ప్రత్యేకంగా జంపన్నవాగును చూపినట్లు అయితే జంపన్నవాగు కనిపించకుండా భక్తులతో నిండిపోయింది. వాగులో భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఏర్పాట్లలో భాగంగా పోలీసులు వలయం భక్తుల చుట్టూ కాజుకుని ఉంది. ఎరుపు రంగు జెండాలను పాతి భక్తులకు భారీ ఎత్తున భద్రత కల్పించారు. గతంలో కంటే ఈ సారి

2లో..



2 లో..

## కాజీపేట జంక్షన్‌లో కలకలం

**ఉలిక్కిపడిన అధికారులు**

**మంటలు ఆర్పిన ఫైర్ఇంజన్**

**ఊపరిపీల్చుకున్న అధికారులు,**

కాజీపేట, ప్రభాతవార్త,

కాజీపేట జంక్షన్‌లోని రైల్ బోగిల్లో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ సంఘటన మంగళవారం జరిగింది. ఈ ఘటన రైల్వేశాఖలో కలకలం రేకెత్తించింది. వివరాలు. మరమ్మత్తుకు గురైన బోగిలను కొద్ది రోజుల క్రితం కాజీపేట జంక్షన్‌లోని మూడో లైన్ తర్వాత ఉన్న యార్డ్‌లో పార్కింగ్ చేశారు. ఇలా పార్కింగ్ చేసిన బోగిలకు భద్రత కరువైంది. దీంతో ఏమీ



## ఓటర్ల జాబితాపై... అభ్యంతరాలు తెలపాలి


\- జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా షేక్

8పేజీలో

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలుపాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అఖిలపక్ష పార్టీ ప్రతినిధులను కోరారు. మంగళవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితాపై అఖిలపక్ష పార్టీ

## అరూరి..... యూటర్న్



బీఆర్ఎస్‌లో కొనసాగేందుకు నిర్ణయం

అధినేత కేసీఆర్, కేటీఆర్ మాట్లాడటంతో వెనక్కి తగ్గిన రమేష్

వరంగల్ పార్లమెంట్ నుంచి బరిలోకి దిగే చాన్స్

ప్రభాతవార్త, వరంగల్ :

# దేవతలకు కోట్ల కానుకలు

మొదటి పేజీ తరువాయి :

భక్తులకు భద్రత కల్పనలో శిశు సంక్షేమం, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రత్యేక శ్రద్ధ కనపరిచారు. పోలీసు శాఖ తరుపున జిల్లా ఎస్పీ శబరీష్, ఐజీ భువనచంద్ర పోలీసులకు ప్రత్యేక ఆదేశాలు ఇచ్చి గజ ఈతగాండ్లను వాగు వెంబడి ఏర్పాటు చేశారు.

**-మంత్రి సీతక్క, కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషినే కారణం**

మహాజాతరలో భక్తులకు తగిన సౌకర్యాల కల్పనలో మంత్రి సీతక్కతో పాటు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కృషి ఎంతో చేశారని ప్రజాప్రతినిధులు, భక్తులు వాళ్ళ సేవలను కొనియాడారు. ముగ్గురు అధికారులు సీతక్క





ఆదేశాలతో జాతరలో పనిచేయడం మూలంగానే భఖ్తులకు ఏ లోటు లేకుండా అన్ని శాఖల అధికారులు జాతర ముగిసే వరకు పనిచేశారని అన్నారు. అంతేకాకుండా భక్తులకు కావాల్సి న ఏర్పాట్లను పూర్తి చేయడంలో డెడ్ పెట్టడం చేశారు. దీని ప్రకారమే పనులను కూడా 9 శాఖల అధికారులు జాతరకు ముందుగానే పూర్తి చేయడం భక్తులకు సౌకర్యం కలిగించినట్లు అయ్యింది.

**-అధికారుల కృషి మరువలేనిది**

మహాజాతరలో ఐటిడిఏ పీవో అంకిత్, అదనపు కలెక్టర్ శ్రీజ కృషి మరువ లేనిదని మంత్రి సీతక్క అబిన ందించారు. పారిశుద్ధ్య పనుల్లో భాగంగా జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, పంచా యతీ కార్యదర్శులు, ఎంపీ వోలు కృషిచే యడం మూల ంగానే పారిశుద్ధ్య సవ్యంగా సాగాయని అన్నారు. అదే విధంగా భక్తులకు ఏ లోటు లేకుండా తిరుగు పండుగ అనంతరం కూడా సౌకర్యాలు కల్పించడం జరిగింది. మొత్తానికి మంత్రి సీతక్క జిల్లా కలెక్టర్ త్రిపాఠి కృషితోనే మహాజాతర మహోత్స వంగా జరిగింది.



## రాచకొండ రైతులపై అటవీ అధికారుల వేధింపులు మానుకోవాలి : టిడిపి నేత జక్కలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 5 ప్రభాతవార్త

రాచకొండ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లు వేసుకోవడానికి ప్రయత్నిస్తున్న రైతులను అటవీ భూములని అటవీ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, తక్షణం మానుకోవాలని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన రాచకొండ ప్రాంతంలో పర్యటించారు. రైతులతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. తాత ముత్తాల నుంచి సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులకు వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పంట పొలాలు ఎండిపోతున్న సమయంలో ప్రత్యామ్నయంగా బోర్లు వేసుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను వేధింపులకు గురి చేయడంతోనే గత ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకుందని, అటవీ అధికారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వంకు చెడు



పేరు వస్తుందన్నారు. గత ఎన్నికల్లో గిరిజనులకు ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేస్తూ సర్వ హక్కులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, నెట్టు శ్రీకాంత్, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నల్లబోతు భారతమ్మ, గోపరాజు భిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ల సత్తయ్య, నల్లబోతు నర్సింహా, రఘు, లాలు, రాములు, నల్లబోతు యాదయ్య తదితరులున్నారు.

## మున్సిపాలిటీలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం : వెన్‌రెడ్డి రాజు

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త

రాన్నున వేసవిలో మున్సిపాలిటీలోని ప్రజలకు ఎలాంటి తాగనీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మంగళవారం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్మన్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సమీక్షించారు. ప్రజలకు ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఎక్కడైనా ప్రైవేటు బోర్లు ఉన్నట్లైతే వాటిని పురపాలికంకు అప్పగించినట్లైతే వాటి నిర్వాణ బాధ్యత పురపాలక సంఘం తీసుకుని ప్రజలకు మరింత నీటిని అందించేందుకు పాటు పడుతుందన్నారు. ఒక ప్రణాళికాబద్ధమైన సరళిలో పనులను గుర్తించి సత్వర చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిష నర్ వెంకటేశ్వర నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు కొరగోని లింగస్వామి, బత్తుల రాజ్యలక్ష్మి



స్వామి, బండమీది మల్లేశం, అంతటి విజయ లక్ష్మి, ఆలె నాగరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులు గౌడ్, దండ హిమబిందు అరుణ్‌కుమార్, బొడిగె అరుణ బాలక్రిష్ణ గౌడ్, పోలోజు శ్రీధర్‌బాబు, తాడూరి శిరీష పరమేష్, సల్తాన్ రాజు, సందగళ్ల విజయ సతీష్, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, ఎండి.బాబా షరీఫ్, అధికారులు వెనల్ కుమార్, టి.వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## లెప్రసీ కాలనీలో అక్రమ నిర్మాణాలపై తహశీల్దార్‌కు వినతి

**బీబీనగర్, మార్చి 5 ప్రభాతవార్త;** బీబీనగర్ మండల కేంద్రంలోని లెప్రసీ పీడిత ప్రజల కోసం గతంలో ప్రభుత్వం సర్వే నెం. 495లో 2 ఎకరాల భూమిని లబ్దిదారులకు ఇండ్ల స్థలాల కోసం కేటాయించింది. ఇట్టి భూమిలో మగ్గురు లబ్దిదారులు మాత్రమే ఇండ్లు కట్టుకుని స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. గత మూడు నెలల నుంచి సదరు భూమిలో ఇండ్ల స్థలాలు కేటాయించని వారు సైతం ఇంటి నిర్మాణాలు చేస్తున్నారు. అంతే కాకుండా సుమారు 300 గజాల్లో చర్చి నిర్మాణం చేపడుతూన్నరు. ఎలాంటి కట్టడం పంచాయతీ కార్యదర్శి సహకరిసు ్తన్నారని ఆరోపిస్తూ పిట్టల అశోక్ తదితరులు ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

## కాజీపేట జంక్షన్‌లో కలకలం

మొదటి పేజీ తరువాయి :





ఏమీ జరిగిందో గానీ మంగళవారం ఒక్కసారి బోగిల్లోని మంటలు చెలరేగాయి. ఎండలు మండుతుండడంతో మంటలు ఇతర బోగిలకు వ్యాప్తి చెందాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు అగ్ని మాపక అధికారులకు సమాచారం అందించారు. వెంటనే ఫైర్ ఇంజన్లు సంఘటన స్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. దీంతో రైల్వే అధికారులు, ప్రయాణికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ సంఘటన సర్వత చర్చనీయాంశంగా మారింది. ప్రమాదవశాత్తు జరిగిందా.. పోకిరీలు ఈ చర్యలు పాల్పడ్డారా అనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.

## వరంగల్‌లో బీఆర్ఎస్‌కు బీటలు

మొదటి పేజీ తరువాయి :

కార్పొరేటర్ చింతాకుల అనిల్,33వ డివిజన్ కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, 38వ డివిజన్ కార్పొరేటన్ బైరబోయిన ఉమ దామోదర్ యాదవ్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామిగౌడ్, మాజీ కార్పొరేటర్లు జారతి రమేష్, నాగపురి కల్పన సంజయ్, మేడిది రజిత మధుసూదన్, రామా బాబురావు, మరో 13 డివిజన్ల బీఆర్ఎస్ మాజీ అధ్యక్షులు ఉన్నారు.

# అరూరి యూటర్న్..

మొదటి పేజీ తరువాయి :

ప్రభాతవార్త, వరంగల్ :

బీజేపీలో చేరుతారనుకున్న వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ యూటర్న్ తీసుకున్నారు. ఆయన బీజేపీలో చేరి వరంగల్ పార్లమెంట్ బరిలో దిగుతారని ప్రచారానికి తెరపడింది. ఆయన బీఆర్ఎస్‌లోనే కొనసాగేందుకు నిర్ణయం తీసుకున్నారు.

**టీఆర్ఎస్ అప్రమత్తం..**

ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అరూరి రమేష్ వర్ధన్నపేట నుంచి పోటీ చేసి ఓటమి చెందారు. దీంతో వరంగల్ లోక్‌సభ నుంచి బరిలో దిగాలని అనుకున్నారు. ఆయనకు అధిష్టానం నుంచి గ్రీన్ సిగ్నల్ రాకపోవడంతో మనస్తాపంతో బీజేపీలో చేరి పార్లమెంట్‌కు పోటీ చేయాలని ప్రయత్నాలు చేశారు. అరూరి బీజేపీలో చేరడం ఖాయమైన తరుణంలో బీఆర్ఎస్ అధిష్టానం అప్రమత్తమైంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులు అరూరితో మాట్లాడి బుజ్జగించినట్లు సమాచారం. దీంతో యూటర్న్ తీసుకున్నట్లు తెలిసింది. వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ బరిలో అరూరి దించాలని అలోచిస్తున్నట్లు సమాచారం.

## రాచకొండలో అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవాలి

చౌటుప్పల్, మార్చి 5 ప్రభాతవార్త

ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల సరిహద్దు ప్రాంతమైన రాచకొండలో మహా శివరాత్రి సందర్భంగా అన్యమత ప్రచారం, గోమాంస విక్రయాలను నిషేదించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్-బజరంగ్‌దళ్ జిల్లా ఉపాధ్యక్షులు కొంతం అనంతరెడ్డి ఆధ్వర్యంలో ప్రతినిధులు మంగళవారం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. రాచకొండ ప్రాంతం ఎన్నో శతాబ్దాల కాలం నుంచి ధార్మిక, ఆద్యాత్మిక , చారిత్రక కార్యక్రమాలకు ప్రసిద్ది చెందిన ప్రాంతంగా, వైష్ణవం, శైవం సమానంగా విరాజిల్లుతూ ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన శివాలయం, నరసింహా క్షేత్రం నిత్యం భక్తుల జన సందోహా లతో కోలాహాలంగా ఉంటుందన్నారు. సత్వరం గోమాంసం, అన్యమత ప్రచారాలను అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గరిశె శేఖర్, ఐతరాజు స్వామి, పాశం వెంకటేశం, తీరునోజు నవీన్‌చారి, నాగరాజు, సుభాష్ చంద్రబోస్, గంగిరెడ్డి శ్రీధర్, మునగాల సమరసింహారెడ్డి తదితరులున్నారు.

# హక్కులపై బాలికలు అవగాహన కలిగి ఉండాలి

పెద్దవంగర,మార్చి5,(ప్రభాతవార్త

బాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ హైమావతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్త్రీ,పురుషులు ఇద్దరు సమానులే అని భ్రూణ హత్యలు నిరోధించాలన్నారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిరోధించడం, మహిళ చట్టాల పట్ల బాల్య వివాహాల నిషేదం, స్త్రీల, కిశోర బాలికల ఆరోగ్యం మెరుగుపరిచే అంశాల గురించి బేటి పడావో, బేటి బచావో నినాదాలతో చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హరిప్రియ, సూపర్‌వైజర్ కవిత, ఏఎన్ఎం ఈశ్వరి, అంగన్వాడి టీచర్లు స్వరూప, ఇందిరా, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## మహిళలకు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చిన్నగూడురు,మార్చి5,(ప్రభాతవార్త



హక్కులు, చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలని మండలంలోని మేగ్యతండా అంగన్వాడి టీచర్ సులోచన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక అంగన్వాడి సెంటర్‌లో మహిళలకు చట్టాలపై అవగాహన కలిగించారు. మహిళలు ధైర్యంతో ముందుకు సాగాలని ఆపద సమయాల్లో 1098, 181, 100, సమీపంలోని షీటీంలను గాని, పోలీసులను గాని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా మాలి, మహిళలు సింధు, బూలి, సరోజ, మీనాక్షి, లక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నైపుణ్యాలతో కూడిన విద్య ఎంతో అవసరం

### తహశీల్దార్ రాజు

నెల్లికుదురు, మార్చి 5, (ప్రభాతవార్త

నేటి ఆదునిక పోటీ ప్రపంచంలో జీవితంలో మనుగడ సాగించాలంటే తప్పనిసరిగ్గా విద్యార్థులు నైపుణ్యాలతో కూడిన విద్యను అభ్యసించడం ఎంతో అవసరం ఉందని స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజు,నర్సింహులపేట మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ ఆనందబాబు అన్నారు.మండలం కేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 5నుండి10వ తరగతి విద్యార్థులకు వివిధ అంశాలపై గత ఐదు రోజులుగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్న నేపద్యంలో పాఠశాలలో ఆటల్ టింకరింగ్ లాబ్ ఫెస్టు..2024ను నిర్వహించారు.కాగ ఐదు రోజులుగా విద్యార్థులకు 'థింక్ అండ్ లెర్నింగ్' సొల్యుషన్ సహాకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరగిందని,ఈ ప్రాజెక్టుల్లో బాగస్వాములైన విద్యార్థులకు ప్రశంశ పత్రాలను అందచేసినట్లు స్థానిక మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ తెలిపారు.



## శ్రీవెంకటేశ్వరస్వామి తలనీలాల బహిరంగ వేలం పాట

నర్సింహులపేట,మార్చి 5, (ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రిపై వెలిసిన శ్రీఅలివేలుమంగమ్మ పద్మావతి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి తలనీలముల బహిరంగ వేలంపాట ఈ నెల 11న నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ వేణుగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....2024..25 సంవత్సరానికి గాను తలనీలాల పాట పాడినవారు రూ.1లక్ష ధరవత్తు రుసుముగా చెల్లించి పాటలో పాల్గొనాలన్నారు.కొబ్బరిచిప్పలు పొగు చేయుటకు రూ.5వేలు,కొబ్బరికాయలు,పూజా సామాగ్రికి రూ.1లక్ష చెల్లించి వేలంలో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మార్క శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## గోడకూల్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

మిర్యాలగూడ, మార్చి 5 (ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో తమ స్వాధీనంలో ఉన్న భూమికి ఏర్పాటు చేసుకున్న ప్రీకాస్ట్(గోడ)ను కూల్చివేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఒన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బాధితురాలి చోల్లేటి ఉష ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. స్థానిక ఇందిరమ్మకాలనీలో తమనకు ఉన్న భూమిలో సీతమ్మగుడి ఉండగా లోపటికి జంతువులు రాకుండా గోడ కట్టుకున్నట్లు చెప్పారు. అయితే కాలనీకి చెందిన బొంగరాల ప్రశాంత్, మచ్చ రాకేష్‌తో పాటు మరికొందరూ దౌర్జన్యంగా గోడను కూల్చివేసి తన భర్త, కుమార్తె, అత్తను దూషించారని, తమను చంపుతామని బెదిరించాని ఫిర్యాదులో పేర్కొన్నట్లు చెప్పారు. గోడకూల్చిన నిందితులపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దు

నర్సింహులపేట, మార్చి 5, (ప్రభాతవార్త



శాంతి భద్రతలకు విఘాతం కలిగించొద్దని తొర్రూరు డిఎస్పీ సురేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషను సందర్శించి పలు రికార్డ్‌లను పరిశీలించిన అనంతరం స్టేషన్లో మొక్కలను నాటారు.రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని మండల పరిధిలోని 26పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలవద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సిబ్బందికి పలు సలహాలు,సూచనలు అందచేశారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సంజీవ,ఎస్సై సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ, మార్చి 5 (ప్రభాతవార్త

జాతీయరహదారుల విస్తరణలో భాగంగా మిర్యాలగూడ టూ కోదాద రోడ్డును (ఎన్ఎచ్-167)47 కిలోమీటర్ల అభివృద్ధి చేయడం పట్ల మంగళవారం ప్రధాని మోదీ చిత్రపటానికి బిజెపి రాష్ట్ర నాయకులు సాధినేని శ్రీనివాస్‌రావు అధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.320 కోట్లతో రోడ్డు నిర్మించడం మోదీ వికసిత్‌భారత్ వికసిత్ తెలంగాణ లక్ష్యంలో భాగమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికారప్రతినిధి ఎడ్ల రమేష్‌కుమార్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ రతన్‌సింగ్‌నాయక్, బిజెపి రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు కొండేటి సరిత, బిజెపి నాయకులు బంటు సైదులు, చిల్లంచర్ల అభి తదితరులు పాల్గొన్నారు.



## రూరల్ ఎస్ఐపై వేటు..ఎస్పి కార్యాలయానికి అటాచ్

మిర్యాలగూడ, మార్చి 5 (ప్రభాతవార్త

మిర్యాలగూడ ఎస్ఐ గోపతి సతీష్ వ్యవహారశైలిపై ఉన్నతాధికారులు వేటు వేశారు. ఇటీవల పలు కేసుల్లో అవినీతికి పాల్పడ్డాడు అంటూ జిల్లా ఎస్పికి ఫిర్యాదు అందడంతో విచారణ చేపట్టిన అధికారులు నివేదికలు అందజేయడంతో సతీష్‌ను జిల్లా కార్యాలయానికి అటాచ్ చేస్తూ ఎస్పి చందనాదీప్తి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. జనవరి 28న రూరల్ ఎస్ఐగా బాధ్యలు స్వీకరించిన సతీష్‌పై అతి తక్కువ వ్యవధిలో వేటు పడడం గమనార్హం.

## అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న టిప్పర్ల పట్టివేత

- ఒక్కొక్క టిప్పర్‌కు రూ.10 వేలు జరిమానా

- అనుమతులు లేకుండా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు

చింతలపాలెం మార్చి 5 (ప్రభాతవార్త

ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమంగా మట్టి రవాణా చేస్తున్న రెండు టిప్పర్లను సోమవారం అర్ధరాత్రి పట్టుకొని జరిమా నా విధించినట్లు చింతలపాలెం తహసిల్దార్ తుమ్మల సురేందర్‌రెడ్డి తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, సిబ్బందితోకలిసి రెండు టిప్పర్లను పట్టుకొని రూ.10వేలు జరిమానా విధించినట్లు తహసిల్దార్ తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకు ం డా మట్టి రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వాహనాలను సీజ్ చేసి మైనింగ్ శాఖకు అప్పజెపుతామని హెచ్చరించారు.

## ఘనంగా క్షేత్రపాలకునికి పంచామృతాభిషేకం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 5 (ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీవేణుగోపాలస్వామివారి దేవాలయంలో క్షేత్రపాలకుడు శ్రీఆంజనేయస్వామి వారికి పంచామృత అభిషేకాలు ఘనంగా నిర్వహించినట్లు ఈవో ఎంపి లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి 108 తమలపాకులచే ఆకుపూజ, గంధ సింధూరం, పానకం, వడపప్పు, నారికేళం, పులిహోర, పూలదండలతో అలంకరించి ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# చేతివృత్తి వారికి భరోసానిస్తున్న కేంద్ర ప్రభుత్వం

ప్రభాతవార్త-బాలసముద్రం:
పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం ద్వారా 18 కులాలకు చేతివృత్తులు చేసుకునే వారికి భరోసానిస్తుందని ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆనంద్ గౌడ్ బిజెపి జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అన్నారు. మంగళవారం భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఓబీసీ మోర్చా సామాజిక సమ్మేళనం, ప్రధాని నరేంద్ర మోడీ పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం ద్వారా 18 కులాలకు చేతివృత్తులు చేసుకునే వారికి భరోసానిస్తూ వారికి ట్రైనింగ్ క్లాసెస్ ఇస్తూ ట్రైనింగ్‌లో ఒక రోజుకు 500 రూపాయలు



అందిస్తూ ట్రైనింగ్ అయిపోయిన తదనంతరం వారికి టూల్ కిట్లు 15 వేల రూపాయలు, మరియు అర్హులైన వారికి తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం ,ముద్ర లోన్ ఇవ్వడం మరియు మహిళలకు కూడా నారి శక్తి అభియాన్ ద్వారా డ్వాక్రా గ్రూపులకు తక్కువ వడ్డీతో రుణాలు ఇవ్వడం లాంటి ప్రయోజనాలు కల్పిస్తున్న మన నరేంద్ర మోడీ ని మరోసారి ప్రధానమంత్రిగా చేయాలని దీనికి అందరూ కమలం గుర్తుకు ఓటు వేయాలని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణలో 17 సీట్లు వచ్చేలా అందరూ సహకరించాలని కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో నాంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి పూర్ణాచారి, శ్రీనివాస్ యాదవ్, కృష్ణమాచారి, వలబోజు శ్రీనివాస్, గాజుల సంపత్, తిలక్, మరియు మహిళా నాయకురాలు మరియు ఓబీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా అన్నదానం

రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :



జనగామ వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్, బీఆర్ఎస్‌పార్టీ రఘునాథపల్లి మండల ప్రధాన కార్యదర్శి ముసిపట్ల విజయ్ జన్మదినం సందర్భంగా విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, నోట్‌బుక్స్‌పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం గోవర్ధనగిరి గ్రామంలోని హైస్కూల్ 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు, పెన్నులు బహుకరించారు. అలాగే జనగామ జిల్లా కేంద్రంలోని వర్ధన్ అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలి

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా మహిళా శ్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వేల్పుల విజేత ఆదేశాల మేరకు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కో.ఆర్డినేటర్ సంతోష రూపా మాట్లాడుతూ .. చట్టాలలో మహిళలకు ఉన్న హక్కులను, అన్ని రంగాల్లో ముందుకు ఎదగాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పిల్లలకు బాల్య వివాహాలు చేయవద్దని, డిగ్రీ చదువుతో పాటు ఉన్నత చదువులు చదివి లక్ష్యం చేరే దిశగా నిరంతరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్‌మిల్లన్, వైస్ ప్రిన్సిపల్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సావిత్రి, సఖి అడ్మిన్ శుభశ్రీ, కళాశాల మహిళా సాధికారిక సెల్ రాగసుమ, అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## నేడు రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కార్యక్రమం ప్రారంభం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రావణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన ప్రారంభోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నుండి ప్రారంభించనున్నట్లు మండల వ్యవసాయాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ రాష్ట్ర స్థాయి అధికారులు పాల్గొంటారని కావున అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో వాటర్‌మేళా

సారపాక, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో ఐటీసీ బంగారు భవిష్యత్తు ఆధ్వర్యంలో వాటర్ మేళా కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకుడు బి.తాతారావు, ఐటీసీ పీఎస్‌పీడీ యూనిట్ హెడ్ చెంగల్‌రావు, ఐటీసీ బంగారు భవిష్యత్తు ప్రోగ్రాం మేనేజర్ జయప్రకాష్, కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో.ఆర్డినేటర్ డా.లక్ష్మీనారాయణమ్మ, సొసైటీ ఫర్ సంపూర్ణ గ్రామ స్వరాజ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కృష్ణ కిషోర్, మంజునాథ్, ఇతర ప్రభుత్వ అధికారులు, జిల్లాలోని రైతులు ఈ వాటర్ మేళా కార్యక్రమానికి హాజరయ్యారు. ముందుగా ఈ కార్యక్రమానికి ఐటీసీ ఎమ్మెస్కే మేనేజర్ జయప్రకాష్ మాట్లాడుతూ .. వాటర్ మెల యొక్క విశిష్టతను రైతులకు వివరిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు.





## పార్లమెంట్ సీటు ఆదివాసీ అభ్యర్థులకే కేటాయించాలి

-ఆదివాసీ అఖిలపక్ష జేఏసీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ సీటును అన్ని రాజకీయ పార్టీలు, తమ అభ్యర్థులుగా ఆదివాసీలకే కేటాయించాలని ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ పిలుపునిచ్చాయి. జేఏసీ నాయకులు పాయం సత్యనారాయణ, సోడి చంటి, సోయం పలువురు నాయకులు దుమ్ముగూడెం మండలంలోని కొత్తపల్లి, కోయనర్సాపురం, మారాయిగూడెం, భీమవరం, పెద్దఆర్లగూడెం, లచ్చిగూడెం, చిన్నఆర్లగూడెం, కాటాయిగూడెం తదితర గిరిజన గ్రామాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించి కరపత్రాలను పంచారు. ఆదివాసీలకు పార్లమెంట్ అభ్యర్థి సీటును కేటాయించాలని లంబాడీ సామాజిక వర్గానికే కట్టబెడుతున్నారని, ఆదివాసీలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని ఆయన ఆరోపించారు. ఆదివాసీ గ్రామాల్లో ఆదివాసీలను చైతన్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో లంబాడీ సామాజిక వర్గానికి రాజకీయ పార్టీలు సీటు కేటాయిస్తే ఆదివాసీలు వారిని ఓడించడానికి సిద్ధంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాటెబోయిన సాయి, శ్యామల, వెంకటేష్, కొర్సా జగదీష్, పెనుబల్లి వెంకటేష్, కొర్సా చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు పార్టీ మారే విధానాన్ని తీసుకురావద్దంటూ ఫ్లెక్సీ ఏర్పాటు



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :
నియోజకవర్గంలో గెలిపించిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలను అవమానించే విదంగా హేళన చేసే విదంగా పార్టీ మారే విధానాన్ని తీసుకురాకూడదని ఆదివాసీల పేరుతో దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామం వద్ద మంగళవారం ఫ్లెక్సీలు వెలిసాయి. కుంజా బొజ్జి, సున్నం రాజయ్య, గుమ్మడి నర్సయ్య, ఆదివాసీ జాతి కీర్తిప్రతిష్టలు నాలుగు దిక్కులా వ్యాపింపజేశారని, వారి వారసత్వాన్ని కొనసాగించి ఆదివాసీల గౌరవాన్ని కాపాడుకోవాలని అందులో పేర్కొన్నారు. ప్రజల నిర్ణయాన్ని కార్యకర్తల శ్రమను నాయకుల తెగింపును తక్కువగా చూసి మీ దారి చూసుకోవడం హేయమైన విషయం అని, ఇప్పుడిప్పుడే చైతన్యం పొంది అన్ని రంగాల్లో ముందుకు వెళ్ళున్న ఆదివాసీ ప్రజల నమ్మకాన్ని కోల్పోయే విదంగా ప్రవర్తించరాదని ఆ ఫ్లెక్సీల్లో పేర్కొన్నారు. ఆదివాసీల పేరుతో వెలిసిన ఈ ఫ్లెక్సీలు మండలంలో చర్చనీయాంశంగా మారింది.

## ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయుల వినతి

భద్రాచలంక్రైం, ప్రభాతవార్త :
ఎస్ఎంఎం జడ్పీహెచ్ఎస్ కొర్రాజులగుట్ట కాంప్లెక్స్ పరిధిలో గల సీపీఎస్ ఉద్యోగుల యొక్క పీఆర్సీ, డీఏ ఏరియల్ బిల్లులు ఎస్టీవో సమర్పించుటలో జరిగిన జాప్యానికి గల కారణాలు తెలియజేయాలని, ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దశలో ఉన్నందున సత్వరమే ఆయా బిల్లులను ఎస్‌టీవోలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని టీఎస్ యూటిఎఫ్ మండల కమిటీ పక్షాన కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణకు వినతి చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెచ్ఎం త్వరలోనే బిల్లులను పొందుపరుస్తామని హామీ ఇచ్చారు. జిల్లా కార్యదర్శి, మండల ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, మండల అధ్యక్షుడు జే.శ్రీను, కాంప్లెక్స్ కన్వీనర్ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సభకు ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లను పినపాక శాసనసభ్యుడు పాయం వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాహన రాకపోకలకు ఆటంకం లేకుండా రహదారులు, భద్రతా పరమైన అంశాలు వాటిపై పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు. హెలిప్యాడ్, సభాస్థలి ఏర్పాటు విషయమై అధికారులకు స్థానిక నాయకులు సహకరించాలన్నారు. మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బాదం రమేష్‌రెడ్డి, డీ.ప్రభాకర్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## సీతారామాంజనేయ స్వామికి వెండి మకరతోరణం, అష్టలక్ష్మి కలశం బహూకరణ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల అతి పురాతన శ్రీసీతారామాంజనేయ స్వామి వారి దేవాలయంకు భక్తుల సహకారంతో వెండి మకరతోరణం, అష్టలక్ష్మి కలశంను మంగళవారం స్వామి వారికి బహూకరించారు. భక్తుల సహకారంతో ఈ రెండు స్వామివారికి అందించడం జరిగిందని ఆలయ అర్చకులు సత్యవ్రత శర్మ తెలిపారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన టీఎన్‌జీవోస్

ప్రభాతవార్త-సుబేదారి:

హనుమకొండ జిల్లా టిఎన్‌జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌ని ఉద్యోగ సంఘాల నేతలు మర్యాదపూర్వకంగా కలిసి మార్చి ఆరవ తేదిన ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆడిటోరియంలో జరిగిప స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి హాజరుకావాలని కోరారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ ఆరవ తేదిన జరిగే స్టాండింగ్ కౌన్సిల్ సమావేశానికి జిల్లా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు అవుతారని అట్టి సమావేశంలో ఉద్యోగులకు సంబంధించిన పలు తీర్మానాలను చేయడం జరిగిందని కలెక్టర్‌తో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు కొల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్, కేంద్ర సంఘం నేతలు, శ్యామ్‌సుందర్, భూక్య రామునాయక్, లక్ష్మిప్రసాద్, సలీం, రాజేష్, ఖన్నా, ప్రణయ్, నాయక్, పృధ్వితదితరులు పాల్గొన్నారు.






## ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవం

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 ప్రభాతవార్త :



కేయూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం కళాశాల మహిళా గ్రీవెన్స్ సెల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య జ్యోతి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరికత నిర్మాణంలో గొప్ప పాత్ర పోషించిన మహిళలు నేడు ఆశించిన స్థాయిలో ఇంకా పూర్తి అభివృద్ధి సాధించలేదని, పురుషాధిక్య సమాజంలో శారీరకంగా, భౌతికంగా స్త్రీ వెనుకబడి పోయిందన్నారు. కార్యక్రమంలో కేయూ తెలుగు విభాగం పూర్వ ఆచార్యులు కాత్యాయని, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.జ్యోతి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్, ఉమెన్‌సెల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్‌రమాదేవి, డాక్టర్ శేను, డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ సహీత పర్వీన్, కళాశాల పీఆర్వో డాక్టర్ ఆదిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలుపుకోవాలి

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



హనుమకొండ జిల్లా బాలసముద్రంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కూడా మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, సుందర్ రాజ్ యాదవ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ క్రమబద్దీకరణ కోసం మార్గదర్శకాలు రూపొందించినప్పుడు ప్రతిపక్షంలో ఉన్న అప్పటి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా మాట్లాడారని అన్నారు. అప్పటి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క ఎల్ఆర్ఎస్ కోసం ప్రజల ఎవరు ప్రభుత్వానికి డబ్బులు కట్టవద్దని, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల దగ్గర నుంచి డబ్బులు దోచుకోవడానికి ఈకార్యక్రమాన్ని చేపట్టిందని విమర్శించడాన్ని గుర్తు చేశారు. నేడు ఉదయం 10 గంటలకు హనుమకొండ ఏకశిలా పార్కు సమీపంలో ధర్నా చేదుతున్నట్లు తెలిపారు. దీనికి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్, కార్పోరేటర్ బొంగు అశోక్ యాదవ్, సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్, జోరిక రమేష్, మట్టపెల్లి రమేష్, జానకి రాములు, పరుశురాం, మనోజ్, రఘు, కనకరాజు, చాగంటి రమేష్, శ్రీకర్, శ్రీధర్, సదాంత్, శ్రీకాంత్, కృష్ణ, అఫ్జల్, వినయ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 10వ తేదీన ఆర్టీసీ కార్మిక సమస్యలపై రౌండ్ టేబుల్

**-తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక పిలుపు**

ప్రభాతవార్త-బాలసముద్రం:

ఈ నెల 10వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం, బాగ్ లింగంపల్లి. హైదరాబాద్ తెలంగాణ ఆర్టీసీ కార్మిక సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని తెలంగాణ ఆర్టీసీ ఉద్యమకారుల ఆకాంక్ష వేదిక ఛైర్మన్ జీ.కుమార్‌స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. టిఎస్ఆర్టిసిలోని కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలపైన ఇప్పటిదాకా ఆర్టీసీలోని యూనియన్‌లు ప్రయత్నం చేసినప్పటికీ ఎటు తేల్చనటువంటి పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్న కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లడం కోసం రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని జి.కుమార్ స్వామి తెలియజేశారు. ఈ సమావేశానికి ఆర్టీసీలోని ఉద్యమ కారులు మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆర్టీసీ ఉద్యమకారుల వేదిక ఆహ్వానిస్తుందని ఛైర్మన్ జి కుమార్ స్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మండల నాయకులు

దేవరుప్పుల, మార్చి5 ప్రభాతవార్త :



దేవరుప్పుల మండలకేంద్రానికి చెందిన గుంసావళి- రజియబి దంపతుల కుమారుడు పెళ్లి సందర్భంగా మంగళవారం మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు నల్ల శ్రీరాములు, తోటకూరి పాండుకృష్ణ, సురంజన్‌రెడ్డి, బురాన్, ఒడపల్లి రవి తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రక్తదాన శిబిరం

పరకాల మార్చి 5, ప్రభాతవార్త



పరకాల పురపాలక సంఘం విలీన గ్రామం సీతారాంపురం గ్రామానికి చెందిన కనుకుంట్ల సురేష్ కుమారుడు ప్రసన్ జ్ఞాపకార్థం వరకాల బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తన కుమారుని కోసం రక్తదాన శిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. గ్రామాలలో రక్తదాన క్యాంపులు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. గ్రామంలో డెంగ్యూ, చికున్‌గున్యా, టైఫాయిడ్ జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయని, రక్త కణాలు తగ్గినప్పుడు రక్తం కావాల్సి వస్తుందని, ఇలాంటి రక్తదాన క్యాంపులు పెట్టడం ద్వారా మనకు రక్తం సులభంగా అందుతుందన్నారు. యువతలో రక్తం ఇచ్చేంత చైతన్యం రావడం అభినందనీయమన్నారు. ఈ శిబిరంలో 30మంది రక్తదానం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అరుణ్ కుమార్, ల్యాబ్ టెక్నీషియన్ ముంద్రాతి ప్రశాంత్, సుమలత, స్టాఫ్ నర్స్ ప్రమీల, ల్యాబ్ టెక్నిషియన్ రమేష్, డ్రైవర్ విష్ణుమూర్తి, రక్తదాతలు పాల్గొన్నారు.

# ఆర్ఎస్పీ పై తప్పుడు ప్రసారాన్ని ఖండిస్తున్నాం

**-బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి శ్రీనివాస్**

పరకాల, మార్చి 5,ప్రభాతవార్త



బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై తప్పుడు కదనాలను ప్రచురించిన ఛానల్ తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీఎస్పీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎల్తూరి అమ్మఒడి శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం పట్టణంలో పరకాల అసెంబ్లీ ఇన్చార్జిలు ఆముదాల పెల్లి మల్లేశం గౌడ్, పెండ్యాల మహేందర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మేకల విష్ణు బివిఎఫ్ కన్వీనర్ కళ్యాణ్ రాజ్, బీఎస్పీ నడికూడ మండల అధ్యక్షులు శనిగరపు వెంకటేష్‌తో కలిసి విలేకర్ల సమావేశంలో తప్పుడు వార్తలు ప్రచారం చేసిన చేయడాన్ని ఖండించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహుజన రాజ్యాధికార రథసారథి అట్టడుగు వర్గాలను ఆదరించిన ఆది నుంచి అనగదొక్కబడుచున్న వర్గాల విముక్తికై బానిస బతుకుల సంఖ్య నిరంతరం ప్రజల కోసం ప్రజాసేవ కోసం ఉన్నత ఉద్యోగాన్ని తెలంగాణ రాష్ట్ర అడిషనల్ డీజీపీ ఐపీఎస్ ఉద్యోగం వదిలి ప్రజాక్షేత్రంలో ప్రజానాయకుడిగా ప్రతినిత్యం పేద ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజాగళం ప్రజల పోరాట నాయకుడు నిరుద్యోగ విద్యార్థి మహిళ రైతు కూలీ సమస్యలపై నిరంతరం ప్రజా పోరాటాలు బహుజన ఉద్యమాన్ని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై ఒక న్యూస్ ఛానల్ లో బహుజన సమాజ్ పార్టీ వీడి టిఆర్ఎస్‌లో కలుస్తున్నట్లు తప్పుడు వార్తలను ప్రసారం చేయబడిన వార్తలను అవాస్తవమైన వార్తలను ప్రజలను పక్కదోవ పట్టించే దోపిడి పాలకవర్గాల ఏజెంట్లు వారి ఛానల్‌లో తప్పుడు వార్తను ప్రసారం చేశారన్నారు. ఆర్ఎస్పీ పై తప్పుడు వార్తలు ప్రసారం చేస్తే రాస్తే మీడియా సంస్థలు జైలుకు పోవాల్సిందే అలాంటి మీడియా సంస్థలపై క్రిమినల్ కేసులతో పాటు పరువు నష్టం ధావా కేసులు వేస్తామని హెచ్చరించారు. బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీలో చేరుతాడన్న తప్పుడు వార్తను ఆయన ఖండించారు. కొన్ని రాజకీయ పార్టీలు కుట్రపూరితంగా కొన్ని మీడియా సంస్థలను అడ్డం పెట్టుకొని తప్పుడు వార్తలను ప్రచారం చేస్తున్నారని అలాంటి తప్పుడు వార్తలను బిఎస్పి పార్టీ ఖండిస్తుందన్నారు.

## ప్రజా పాలన సేవా కేంద్రాలు అందించే సేవలపై సలహాలు,సూచనలు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాల ద్వారా అందించే సేవలపై స్టేట్ ఎనర్జీ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్ఏఎం.రిజ్వీ, సివిల్ సప్లై కమిషనర్ డిఎస్ చౌహాన్, ఎస్పీడీసీఎల్‌సిఎండి ముషారఫ్ అలీ, సిజిజి డిజి రాజేంద్ర నిమ్జె పలు సలహాలు,సూచనలు చేశారు. మంగళవారం హైదరాబాద్ నుండి వారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో ప్రజా పాలన కార్యక్రమం,ప్రజాపాలన సేవాకేంద్రాల సై సమావేశాన్ని నిర్వహించారు.

# భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు




**ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :**
భ్రూణ హత్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. ములుగు జడ్పీ కార్యాలయం సమావేశ మందిరంలో మంగళవారం జరిగిన జడ్పీ సర్వ సభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. వివిధ శాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలని సభలో సభ్యుల ముందుంచారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, మిషన్ భగీరథ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ, భూగర్భ గనుల శాఖ, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, తదితర శాఖలపై సమీక్ష నిర్వహించారు. వాజేడు మండలంలోని గుమ్మడిదొడ్డి, ఎడజర్ల పల్లి గ్రామాలలో ప్రభలుతున్న వైరల్ ఫీవర్‌లు తర్వాత వస్తున్న ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏటూరునాగారంలో మహిళల కోసం కుటుంబ నియంత్రణ శిభిరాలు ఏర్పాటు చేయాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలుపగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సభ్యులు సూచించినట్లు గా చర్యలు తీసుకుంటామని అన్నారు. మిషన్ భగీరథ అధికారులతో జరిగిన సమీక్షలో రాబోయే వేసవిలో నీటి ఎద్దడి లేకుండా చూడాలని తెలిపారు. వెంకటాపూర్ మండలంలో సభ్యులు సూచించిన పనులు వెంటనే పూర్తి చేయాలని, రైతు బంధు విషయంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలని పరిష్కరించి ఎప్పటిలాగానే నిధులు

### వరికి మద్దతు ధర కల్పించాలని తీర్మాణం
### ఎక్సైజ్ అధికారులపై జడ్పీ చైర్మన్ ఆగ్రహం
### ఆగిన రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి
### ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి

జమ చేయాలని రైతు భీమా అమలులో జరుగుచున్న జాప్యమును నివారించి త్వరగా అందేలా చూడాలని తెలిపారు. వరకి మద్ధతు ధర రూ. 50 అదనముగా అందించాలని సభ ఏకగ్రీవంగా తీర్మాణం చేసింది. విద్యాశాఖలో ఉన్న ఖాళీలను నింపాలని, భగర్భ వనరుల శాఖ సమీక్షలో భాగంగా స్థానిక సంస్థలకు పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం రావాల్సిన ఇసుక సీనరేజ్ నిధులు స్థానిక సంస్థల ఖాతాలో జమ చేయాలని ఆమె పేర్కొన్నారు. ఇసుక రీచ్ ల నిర్వహణ లో స్థానిక సొసైటీల పాత్ర లేకుండా కాంట్రాక్టర్‌లు ఇష్టారీతిలో వ్యవహరిస్తున్నారని అన్నారు. మేడారంలో పనులకు నాణ్యతలో తిలోదకాలు ఇచ్చారని ఆమె ఆరోపించారు. ఈ సర్వసభ్య సమావేశంలో జడ్పీటీసీలు, ఎంపీపీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




# పార్లమెంట్ ఎన్నికల్లో మాలలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మాలలను విస్మరించే పార్టీలకు బుద్ధి చెబుతాం
### టిఎంపిఎస్ అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు



**ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మాలలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ మాల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు అన్నారు. వెంకటాపూర్ మండలంలోని నర్సాపూర్ గ్రామంలో టిఎంపిఎస్ రాష్ట్ర కార్యదర్శి మునిగంటి రమేష్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ పార్లమెంట్ నియోజక వర్గాల్లో పోటీచేసే అన్ని పార్టీలు మాదిగ ఉపకులాలకు ఎలాగైతే అవకాశం ఇస్తున్నారో అదే విధంగా మాల మరియు ఉపకులాలకు కూడా అవకాశం ఇవ్వాలని ఆయన తెలిపారు. మాలలకు మరియు ఉప కులాలకు అవకాశం ఇవ్వకపోతే మన మనుగడ మాయం అవుతుందని అన్నారు. ఏ పార్టీ నుండి అయిన మాలలకు టికెట్ ఇస్తే ఆ అభ్యర్థిని గెలిపించుకోవాలని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో మాలలు ఎవరికి వారే ఉంటున్నారని దాని వలన జాతికి నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎంపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకేశ్వరపు రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు మగ్గిడి దుర్గ స్వామి, రాష్ట్ర కార్యదర్శులు శ్రీరాముల పైడి, రాజు, రమేష్, ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

# మెయింటెనెన్స్ నిధులకు నోచుకోని రైతు వేదికలు

### వ్యవసాయాధికారులు, ఏఈఓ లపై ఆర్థిక భారం
### కాంగ్రేస్ ప్రభుత్వంలో నైనా నిధులు విడుదలయ్యేనా?

**ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు సమావేశాలు ఏర్పాటు చేసుకునేందుకు ఏర్పాటు చేసిన రైతు వేదికలకు మెయింటెనెన్స్ నిధులు రావడం లేదు. మొదట్లో ఐదు నెలల వరకు నిధులు విడుదల చేసిన అప్పటి ప్రభుత్వం ఆ తరువాత పట్టించుకోలేదు. రైతులు, వ్యవసాయాధికారులు, రైతు బంధు సమితి సభ్యులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు సమావేశమై సాగు విషయాలపై చర్చించేందుకు అప్పటి ప్రభుత్వం రైతు వేదికలు నిర్మించింది. తెలంగాణ రాష్ట్రంలో 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్ ఏర్పాటు చేసి, క్లస్టర్‌కు ఒక ఏఈఓ ను నియమించి రైతుల సమస్యలు తీర్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా రూ. 572.22 కోట్లతో 2,601 రైతు వేదికలను నిర్మాణం చేసి ప్రారంభించింది. ములుగు జిల్లా 9 మండలాల్లో మొత్తం 31 రైతు వేదికలు ఏర్పాటు చేవారు. ఒక్కో రైతు వేదికకు 125 కుర్చీలు, 8 పెద్ద కుర్చీలు, రెండు టేబుళ్లు, ఒక మైక్ సెట్ చొప్పున ఏర్పాటు చేశారు. అయితే వీటి మెయింటెనెన్స్ కోసం ప్రతి నెల ఒక రైతు వేదికకు రూ. 9 వేల చొప్పున నిధులు కేటాయించే చర్యలు చేపట్టింది. ప్రారంభంలో సుమారు 5 నెలల వరకు ప్రతి నెల రూ. 9 వేల చొప్పున ఏఈఓల కు చెల్లించారు. ఈ




డబ్బులను కరంటు బిల్లు, మరుగు దొడ్ల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, మౌళిక వసతులు కల్పించుటకు ఇట్టి డబ్బులు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైతు వేదికలు ప్రారంభమై సుమారు 3 సంవత్సరాలు కావస్తుండగా ఇప్పటి వరకు మెయింటెనెన్స్ ఖర్చులు రాకపోవడంతో ఏఈఓల పై ఆర్థిక భారం పడుతుంది. ఏ కార్యక్రమం చేపట్టాలని తమ జేబు నుండి ఖర్చు చేయాల్సి వస్తుండటంతో వ్యవసాయా విస్తరణాధికారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రేస్ ప్రభుత్వం రైతు వేదికలకు పెండింగ్‌లో ఉన్న నిధులను విడుదల చేయాలని పలువురు కోరుతున్నారు.

# బౌద్ధస్థూపానికి విశ్వవ్యాప్త ప్రాచుర్యం కల్పించాలి

### -పర్యాటకంగా అభివృద్ధి పర్చాలి
### -అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు
### -విద్య,వైద్యకు అధిక ప్రాధాన్యం
### -మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**నేలకొండపల్లి, మార్చి 5 ప్రభాతవార్తః**
బౌద్ధస్థూపానికి విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాలని, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పర్చాలని రాష్ట్ర రెవెన్యూ. గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ప్రజలు కోరిన విధంగా సాధించుకున్న ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందే విధంగా కృషి చేస్తామని ఆయన చెప్పారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ఇందిరమ్మ రాజ్యంలో విద్య, వైద్యంకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు తెలిపారు. మంగళవారం ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మంత్రి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత నేలకొండపల్లి గ్రామ సమీపంలోని దక్షిణ భారతదేశంలోనే అతి పెద్దదైన బౌద్ధస్థూపంను ఆయన సందర్శించారు. బౌద్ధస్థూపం విశిష్టత, ప్రాధాన్యతను అధికారులను అడిగి తెలుసుకున్నారు. దాదాపు 8ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బౌద్ధస్థూపం ప్రాంగణంలో ఎక్కడ ఏవిధమైన పనులు చేయాలో అధికారులు కార్యాచరణను రూపొందించాలని ఆయన చెప్పారు. బౌద్ధస్థూపం మార్గం చూపిస్తూ మంచి డిజైన్‌తో బోర్డులు అన్ని దిక్కులలో ఏర్పాటు చేయాలని ఆయన చెప్పారు. దాదాపు రూ.కోటి వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన చెప్పారు. ఆ తర్వాత ముజ్జుగూడెం గ్రామంలో రూ.16లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పశువైద్యశాల భవనం నిర్మాణం పనులకు ఆయన శంఖుస్దాపన చేసారు. అలాగే, నేలకొండపల్లిలో రూ.53.60 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రంధాలయం భవనంకు శంకుస్థాపన చేసారు. తిరుమలాపురం గ్రామంలో దాదాపు రూ.20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనంకు ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఆతర్వాత అదే గ్రామంలో నివసిస్తున్న భూక్య భిక్షాలు, భూక్యా బాంగ్యా ఇళ్ళకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెళ్ళి గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్‌ల ఉచిత కరెంట్ జీరో బిల్లు స్వయంగా తీసి అందచేసారు. అనంతరం నేలకొండపల్లి లోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఆవరణ నందు రూ.12కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన అదనపు వసతులు, వసతి గృహల సముదాయంకు ఆయన ప్రారంభోత్సవం చేసారు. ఈ సందర్భంగా ఆయా సభలలో ముఖ్యఅతిధి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ అర్హులైన పేదలు అందరికి ప్రభుత్వ పథకాలు అందే విధంగా లబ్ది చేకూరుస్తామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల లోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో 2గ్యారెంటీలను అమలు చేసామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 18కోట్ల ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించినట్లు ఆయన చెప్పారు. ఈ నెల 11వ తేదీన భద్రాచలంలోని రామయ్య సన్నిధిలో ఇందిరమ్మ ఇళ్ళ పథకంను ముఖ్యమంత్రి రేవంతరెడ్డి ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. మెదటి విడతగా ఇండ్ల స్దలాలు ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం రూ.5లక్షలు చొప్పున నియోజకవర్గంకు 3,500 ఇండ్లు మంజూర్ చేస్తామని ఆయన చెప్పారు. నేలకొండపల్లి మోడల్ డిగ్రీ కళాశాలను రాష్ట్రంలో ఉత్తమమైన డిగ్రీ కళాశాలగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. స్దానిక సమస్యలను వీలైనంత వరకు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, టిపిసిసి మెంబర్ రాయల నాగేశ్వరరావు, పురావస్తుశాఖ ఏడి నర్సింగ్‌నాయక్, జిల్లా పర్యాటకశాఖ అధికారి సుమన్‌చక్రవర్తి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే.శ్రీరామ్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్ , జిల్లా గ్రంధాలయం కార్యదర్శి మంజువాణి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి వేణుమనోహర్, విద్యుత్‌శాఖ ఏస్ఈ సురేందర్, పిఆర్ఎస్ఈ చంద్రమౌళి, ఆర్అండ్‌బి ఎస్ఈ శ్యామ్‌ప్రసాద్, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో ఎం.ఎర్రయ్య, మండల తహసీల్దార్ టి.గౌరీశంకర్, ఆర్ఐ ఏ.మధుసూదనరావు, మండల ఏఇ దేశబోయిన అరుణకుమారి, స్దానిక గ్రంధాలయశాఖ అధికారి భూక్య బాబు, విద్యుత్ఏఈ కే.రామారావు, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్‌లు బొడ్డు బొందయ్య, దోసపాటి కల్పన, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, జిలా, మండల కాంగ్రేస్ నాయకులు ఎంబి స్వర్ణకుమారి, నెల్లూరి భద్రయ్య, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వంగవీటి నాగేశ్వరరావు, చెరువు స్వర్ణ, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీనర్సయ్య, కొమ్మూరి నరేష్, కడియాల శ్రీనివాసరావు, ఎస్‌కే.సుభాన్‌మియా, ఎనికె జానకిరామయ్య, లక్కం ఏడుకొండలు, గూడవల్లి రామబ్రహ్మం, డి.అంజిరెడ్డి, జెర్రిపోతుల అంజనీ, బచ్చలకూరి నాగరాజు, దోసపాటి చంద్రశేఖర్, రేగూరి హనుమంతరావు, గుండా బ్రహ్మం, కడియాల నరేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# లహరి ఏసి బస్సులను ప్రారంభించిన మంత్రి తుమ్మల

ఖమ్మం, మార్చి5, ప్రభాతవార్త:-
ఖమ్మం నూతన కలెక్టరేట్‌లో మంగళవారం నాలుగు నూతన లహరి ఏసి బస్సులను వ్యవసాయ, మార్కెటింగ్, సహకార చేనేత,వస్త్రాల శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 20బెర్త్‌లు, 22సీట్లతో కూడిన బస్సుల్లో అత్యాధునిక సదుపాయాలతో సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని ప్రయాణికులకు అందించడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలియజేశారు. ఖమ్మంజిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ రిబ్బన్‌ను కట్ చేసి లహరీ బస్సులను ప్రారంభించారు. సురక్షితమైన సుఖవంతమైన సౌకర్యవంతమైన ప్రయాణ అనుభూతిని పొందడానికి ప్రజలు ప్రయాణికులు ఆర్టీసి సర్వీసులను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ఖమ్మంజిల్లా రీజినల్ మేనేజర్ వెంకన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని ప్రసాద్, ఖమ్మం,మణుగూరు డిపో మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాంనారాయణను పరామర్శించిన మంత్రి పొంగులేటి

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త:
టియుడబ్ల్యూజె(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.రాంనారాయణను రాష్ట్ర రెవిన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. మంగళవారం రాపర్తి నగర్‌లోని రాంనారాయణ ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. రాం నారాయణ ఇటీవల గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకున్న విషయం విధితమే. ప్రస్తుత ఆరోగ్యపరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. పొంగులేటితో పాటు పలువురు జర్నలిస్టులు కూడా హాజర య్యారు. ఈ సందర్భంగా జర్న లిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను నారాయణ పొంగులేటి దృష్టికి తీసుకు వచ్చారు. హెల్త్‌కార్డులు లేక క్యాష్‌లెస్ వైద్యం అందక జర్నలిస్టులు ప్రాణాలు కోల్పోతున్నారని, అన్ని కార్పొరేటర్ ఆసుపత్రిల్లో చెల్లుబాటయ్యే విధంగా హెల్త్‌కార్డులను మంజూరు చేయాలని కోరారు.జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సమస్య ప్రధానమైందని ఇండ్ల స్థలాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరగా స్పందించిన మంత్రి పొంగులేటి హెల్త్‌కార్డులు, ఇండ్ల స్థలాల సమస్యకు త్వరలో పరిష్కారం చూపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు.పొంగులేటి వెంట కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మీనారాయణ, రాయల నాగేశ్వరరావు, మువ్వా విజయబాబు, బొర్ర రాజశేఖర్, స్వర్ణకుమారి, టియుడబ్ల్యూజె ఐజేయు జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు,



రాష్ట్ర నాయకులు సర్వనేని వెంకట్రావు, మాటేటి వేణుగోపాల్, సామినేని, మురారి, ఖదీర్, గోగిరెడ్డి శ్రీనివాస్, ఎలక్ట్రానిక మీడియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, టియుడబ్ల్యూజె జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ఐజెయు జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా నాయకులు నలజాల వెంకట్రావు, మొహినుద్దీన్, ఎం.పాపారావు, శ్రీనివాస్, వై.మాధవరావు,రమేష్, భూపాల్, మహేందర్, కళ్యాణ్, జనార్ధనాచారి, సాగర్, సత్యనారాయణ, నామపురుషోత్తం, మేడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## నగర మేయర్ పరామర్శ

ఖమ్మం నగర మేయర్ పునుకోలు నీరజ రామబ్రహ్మంతో పాటు సిపియం జిల్లా ఇంచార్జి కార్యదర్శి ఎర్ర శ్రీకాంత్, వై. విక్రమ్, రమేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టియుడబ్ల్యూజె ఐజేయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమణారెడ్డి, జిల్లా కార్యదర్శి ఎం.ఆనంద్, రాష్ట్ర నాయకులు సత్య నారాయణ, పిల్లిరాజుతో పాటు కరీంనగర్ జిల్లా చెందిన ఐజేయు నాయకులు రాంనారాయణను పరామర్శించారు.



# రక్తదానం చేసి చిన్నారులను ఆదుకోండి

### తలసేమియా చిన్నారులకు మందులు పంపిణీలో అతిధులు

కార్పొరేషన్, మార్చి5, ప్రభాతవార్త:-
అత్యవసర చికిత్సలకు ప్రమాదాల సమయంలో రక్తం దొరకడం చాలా కష్టంగా ఉంటుందని అలాంటిది తలసేమియా చిన్నారులకు 10-20రోజులకు ఒకసారి రక్తం సేకరించి ఎక్కించడం సాధారణ విషయం కాదని ఏఆర్‌ఏసిపిలు ఎన్.నర్సయ్య,సునీల్‌సింగ్‌లు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని సంకల్ప స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ కార్యాలయంలో తలసేమియా చిన్నారులకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో 100ల మంది చిన్నారులకు అవసరమైన రక్తాన్ని సేకరించి అందించడం గొప్ప విషయమని అన్నారు. వేసవి కాలంలో దాతలు ముందుకు వస్తేనే చిన్నారుల జీవిత కాలం పెరుగుతుందని వారు అన్నారు. మాజీ కార్పొరేటర్ చావా నారాయణ మాట్లాడుతూ యువతలో సేవాగుణం పెరగాలని అన్నారు. తలసేమియా చిన్నారుల కోసం తాము రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసేందుకు ముందుంటామన్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకొని చిన్నారుల కోసం త్వరలోనే రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామని చెప్పారు. సంకల్ప సేవలకు అందరూ అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వైద్యులు వి.నారాయణమూర్తి,సునీత సంస్థ ఉపాధ్యక్షురాలు, పి.పావని,పి.ఉదయ్‌కుమార్, పి.రవిచందర్,అనిత తదితరులు పాల్గొన్నారు.6

# శెట్టిరంగారావును పరామర్శించిన నగర మేయర్



కార్పొరేషన్, మార్చి5, ప్రభాతవార్త:-
మున్నూరు కాపు సంఘం రా ష్ట్ర కార్యదర్శి శెట్టిరంగారావును నగర మేయర్ పునుకొల్లు నీరజ మంగళవారం వారి నివా సం 58వ డివిజన్ లోని రాపర్తినగర్ నగర్‌కు వెళ్లి పరామర్శించారు. రంగా రావు ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసు కున్నారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# రాష్ట్ర స్థాయి కరాటేపోటీల్లో రెజోనెన్స్ ఇన్ఫో విద్యార్థుల ప్రతిభ



ఖమ్మం విద్యావిభాగం, మార్చి5, ప్రభాతవార్త:
ఖమ్మంలో సుమన్‌షోటోఖాన్ ఆకాడమీ ఆఫ్ ఇండియా ఆర్గనైజేషన్ వారు నిర్వహించిన పాఠశాల విద్యార్థు కరాటే పోటీలలో ఖమ్మంనగరంలోని విడిఓస్ కాలనీ,రెజొనెన్స్ ఇన్ఫో విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రతిభను కనబరిచారు. ప్రముఖ సినీ హీరో డా.సుమన్ చేతుల మీదుగా సర్టిఫికెట్స్ అందుకున్న విద్యార్థులను పాఠశాల డైరెక్టర్లు నీలిమ,ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు అభినందించారు.

# మిర్చి మార్కెట్లో మధ్య దళారి దోపిడిని అరికట్టాలి

### ఖమ్మంలో మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం ముట్టడి
### సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా కమిటీల డిమాండ్




కార్పొరేషన్, మార్చి5, ప్రభాతవార్త:
ఖమ్మం మంత్రి తుమ్మలనాగేశ్వరరావు క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తున్న సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ, అఖిల భారత రైతుకు ఖమ్మంజిల్లా కమిటి ఆధ్వర్యంలో ముట్టడించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని జిల్లాలో రైతులు తిరగబడితే బేడిలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత ప్రభుత్వానికి ఉన్నదని అదే తరహాలో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక కార్యక్రమాలు చేయవద్దని రైతులకు మద్దతు ధర కల్పించి స్వామినాదన్ సిఫారసులను అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు. అదే విధంగా సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శివర్గ నాయకులు ఆవునూరి మధు మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో రైతాంగ ఉద్యమాలు ఒక పక్క జరుగుతాయన్నారు. ఎంఎస్‌పి చట్టం తేవాలని రైతాంగానికి మద్దతు ధర కనీసం క్వింటాకు 30వేలు రూపాయలు నిర్ణయించాలని వారు తెలిపారు. అఖిల భారత రైతు కూలి సంఘం రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలను అమలు చేయాలని వారు కోరారు.తక్షణమే రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని చేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను అందించాలని వారు అన్నారు.సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని వారు మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన పంటను ఖమ్మం మార్కెట్‌లోకి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు. మార్కెట్‌లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడి చేస్తూ మార్కెట్ మాయజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు.మార్కెట్ల ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడి చేస్తూ మార్కెట్ మాయజాలంతో రైతులు విలవిల కొట్టుకొంటున్నారు.క్వింటా మిర్చికి జెండా పాట 22వేలు పాడితే అలా కొనకుండా దాన్ని 14 నుండి 16వేల రూపాయలకు ఖరీదు చేస్తున్నారని రైతులను అనేక రకాలుగా ఇబ్బందికి గురిచేస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం మార్కెట్‌లో జరుగుతున్న మధ్య దళారుల రూపంలో విచ్చలవిడిగా మాఫియా జరుగుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు



తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూలి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దూరి వెంకటరామిరెడ్డి, ప్రకాష్ ప్రజల మహిళా సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి మంగ జిల్లా కార్యదర్శి వై.జానకి, జిల్లా నాయకులు ఐ వెంకన్న, జి.రమేష్,సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్‌రావు, ఎస్‌కె.సుబహాన్, శ్రీకాంత్, షబ్బీర్, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్, సర్వేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# డబుల్‌బెడ్‌రూం ఇళ్లలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-హద్దులు నిర్ణయించాలని తహశీల్దార్‌కు ఆదేశాలు**

**-డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్**

మహబూబాబాద్(కురవి)ప్రభాతవార్త

మండలకేంద్రంలోని డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. మంగళవారం డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూం ఇండ్లకు హద్దులు నిర్ణయించాలని తహ శీల్దారును ఆదేశించారు. డబుల్‌బెడ్‌రూం ఇళ్ల చుట్టూ ప్రహరి గోడలు నిర్మించుకోవాలన్నారు. ఇకమీదుట డబుల్‌బెడ్‌రూం యజమానులు వారి పరిధి దాటి ఎలాంటి నిర్మాణాలు చేపట్ట రాదన్నారు. జర్నలిస్టుల ఇళ్ల విషయంలో అవక తవకలు జరి గాయని, కొంతమంది బిఆర్ఎస్ నాయ కులకు కేటాయించారని, అదే విధంగా వారితో పాటు మరికొంత మంది అసైన్డ్ భూము లలో నిర్మా ణాలు చేపట్టారని కొంత మంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకరాగా ఇకపై అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేయ రాదని తెలిపారు. ఈ సందర్భంగా అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లు కేటా యించాలని పలువురు జర్నలిస్టులు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం కైలాస మండపం ఆలయ గెస్ట్‌హౌస్‌లో తగిన ఏర్పాట్లు చేయాలని చుట్టూ ప్రహరిగోడ నిర్మించి పరిస రాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికా రులను ఆదే శించారు. ఈ కార్యక్రమంలో ఈవో సత్యనారాయణ, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని



శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, బిక్షపతి, కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, నాయకులు నారా యణ రాజేంద్రకుమార్, వీరభద్రం, మోహన్ రావు, లక్ష్మయ్య, వీరన్న, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలపై దర్జా..!

**-డబ్బాలు వేసుకుని డాబుగా వ్యాపారం**

**-కళ్ళుండీ మూసుకుంటున్న అధికారులు**

ప్రభాతవార్త-పరకాల:

అడిగేవారు లేకుంటే ఎగురొచ్చని కొందరు రెచ్చిపోతున్నారు. ఇష్టారాజ్యంగా కబ్జాలు చేస్తూ దర్జాగా వ్యాపారం సాగిస్తున్నారు. పరకాల పట్టణంలోనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. హన్మకొండ జిల్లాలోనే పరకాల వ్యాపార పట్టణంగా పేరొందిన సంగతి అందరికి తెలిసిందే. పెద్ద వ్యాపారుల వద్ద నుంచి చిరు వ్యాపారుల వరకు తమ సామ్రాజ్యాలను విస్తరించుకోవడానికి పరితపిస్తుంటారు. అవి అనువైన...అనుమతైన పద్ధతిలో ఉంటే ఎవ్వరికి ఎలాంటి నష్టం లేదు. అయితే పట్టణంలో కొదరు చిరు వ్యాపారులు తమ వ్యాపారాల కోసం ప్రజలకు ఇబ్బంది అయ్యే ప్రాంతాలను కబ్జాలకు గురి చేస్తున్నారు. పట్టణంలోని బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న స్థలాన్ని ఓ పండ్ల వ్యాపారి షెడ్ కబ్జా చేశారు. ఇటీవల కురిసిన వర్షానికి హుజురాబాద్




రోడ్డు మార్గంలో నీరు వరదలా ప్రవహించింది. ఈ సమయంలో రాకపోకలు స్తంభించడంతో ప్రజలు తీవ్ర అవస్థలు ఎదుర్కొన్నారు. దీంతో పాటు వెల్లంపల్లి రోడ్డు నుంచి బస్టాండ్ దాటే మార్గంలో కొందరు చిరు వ్యాపారులు డ్రైనేజీలను కబ్జా చేశారు. డ్రైనేజీలపైనే వ్యాపార నిర్వహణ చేస్తున్నారు. డ్రైనేజీలో సమస్య ఏర్పడితే స్థానిక ప్రజలే ఇబ్బందులు పడాల్సిర పరిస్థితి ఏర్పడుతోంది. ఇదంతా అధికారులకు తెలిసినా.. కళ్ళుండీ మూసుకుపోతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో పాలకులపై, మున్సిపల్ అధికారులపై ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తోంది. ఇప్పటికైనా అధికారులు, పాలకులు కళ్లు తెరిచి కబ్జాలను నివారించాలని కోరుతున్నారు.

# ఓటర్ల జాబితాపై అభ్యంతరాలు తెలుపాలి

మొదటి పేజీ తరువాయి :

పార్టీ ప్రతినిధులతో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల వరకు ఓటర్ల జాబితా ముసాయిదా రూపకల్పన జరుగుతూనే ఉంటుందని, ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఫారం 6,7,8ల ద్వారా మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపడుతుంటామని, ఈసందర్భంగా పార్టీ ప్రతినిధులు సహక రించాలన్నారు. జిల్లాలో 7,48,570మంది ఓటర్లు నమోదైనట్లు తెలిపారు. ఈవీఎంలకు ఈనెల 5వ తేదీ నుంచి 14వ తేదీ వరకు ఫస్ట్‌లెవల్ చెకింగ్ చేపట్టడం జరిగిందన్నారు. 1366బ్యాలెట్ యూనిట్లు, 1407కంట్రోలింగ్ యూనిట్లు, 1297వివిప్యాట్‌లు ఉన్నాయని వివరించారు. పోలింగ్ కేంద్రాలు 2కిలోమీటర్ల పరిధిలోపు ఉండేవిధంగా చర్యలు తీసుకుంటున్నామని ఆక్సీలరి పోలింగ్ కేంద్రాలుగా పది గుర్తించామన్నారు. ఎమ్మెల్సీ ఓటర్లు 21వేల 870మంది ఉన్నట్లు తెలియచేశారు. సమావేశంలో



కాంగ్రెస్‌పార్టీ ప్రతినిధిగా చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సీపీఎం ప్రతినిది జోగు ప్రకాష్, బీఎస్‌పీ ప్రతినిధిగా మడిపడగ చంద్రశేఖర్, బీజేపీ ప్రతినిది ఎగుర్ల విజయభాస్కర్, బీఆర్ఎస్ ప్రతినిధి రావెలరవి, ఎలక్షన్ పర్యవేక్షకులు రవీందర్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షకు జిల్లాలో 97.79శాతం విద్యార్థుల హాజరు

జనగామ టౌన్, మార్చి5 ప్రభాతవార్త :

జనగామ జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, మంగళవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 97.79శాతం మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో బైరి శ్రీనివాస్ తెలిపారు. 18పరీక్షా కేంద్రాలలో బుధవారం నుంచి ఇంటర్మీడియట్ థియరీ పరీక్షలు ప్రారంభం కాగా, మంగళవారం జరిగిన పరీక్షకు జిల్లా వ్యాప్తంగా పరీక్షలకు 4283మంది విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 18పరీక్షా కేంద్రాలకు హాజరు కావాల్సిన జనరల్ విద్యార్థుల సంఖ్య 3286 ఉండగా 3229మంది విద్యార్థులు మాత్రం హాజరయ్యారని, 57మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. ఒకేషనల్ పరీక్షలకు 1094మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 1054మంది విద్యార్థులు హాజరు కాగా, 40మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు. మొత్తం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు సంబంధించి 4380మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 4283మంది విద్యార్థులు హాజరు కాగా, 97మంది విద్యార్థులు గైర్హాజరు కాగా 97.79శాతం మంది హాజరైనట్లు తెలిపారు. మంగళవారం పరీక్షలకు డీఐఈవో బైరి శ్రీనివాస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించగా, డీఈసీ సభ్యులు కె.ఆంజనేయరాజు జనగామలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కాలేజీ, ప్రెస్టన్ జూనియర్ కాలేజీ, ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కాలేజీ, తేజస్వీ జూనియర్ కాలేజీలను సందర్శించారు. ఫ్లయింగ్‌స్క్వాడ్ సభ్యులు దేవరుప్పుల, కొడకండ్లలోని ప్రభుత్వ జూనియర్ కళాశా లలను సంద ర్శించారు. కాగా, ఎస్ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఒకరు మాల్‌ప్రాక్టిస్ కింద బుక్ అయినట్లు తెలిపారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న జిల్లా డిపిఆర్‌వో

మహబూబాబాద్(కురవి)ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయాన్ని మహబూ బాబాద్ జిల్లా నూతన డిపిఆర్‌వో రాజేంద్రపసాద్ మంగళ వారం దర్శించు కున్నారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ ఆలయ సాంప్ర దాయం ప్రకారం ప్రత్యేక పూజా కార్య క్రమాలు నిర్వహించి శాలు వాతో సత్కరించారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ ఈవో సత్య నారాయణ, వంశంపారం పర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, శ్రీనివాస్, అభిలాష్, విజయ్, తేజ, శివ, ఆలయ సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

## కురవి జాతరను ఘనంగా నిర్వహించాలి

**-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రామచంద్రునాయక్**



మహబూబాబాద్ (కురవి)ప్రభాతవార్త

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్స వాల జాతరను ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. ఈ నెల 7నుండి 22వరకు జరిగే జాతరకు సంబందించిన ఏర్పా ట్లను మంగళవారం ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి ఈవో సత్య నారా యణకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానున్నడంతో ఎక్కడ ఎలాంటి అవాంచ నీయ సంఘటనలు జరుగకుండా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకం కలుగకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘట నలకు తావులేకుండా పోలీస్‌లు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రంగౌడ్, తహశీల్దారు సునిల్‌రెడ్డి, ఎంపిడివో వీరబాబు, ఇతర అధికారులు, కాంగ్రెస్ నాయకులు నారాయణ రాజేంద్రకుమార్, వీరభద్రం, ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్‌రెడ్డి, ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానుకోట డిపిఆర్‌వోగా బాధ్యతలు స్వీకరించిన రాజేంద్రప్రసాద్

మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త

మహబూ బాబాద్ జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ జిల్లా అధికారిగా రాజేంద్ర ప్రసాద్ నియా మకం కాగా మంగళ వారం బాధ్యతలు స్వీక రించారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, అధనపు కలెక్టర్ డేవిడ్‌లను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కలను అందజేశారు.



## యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

**ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్**

ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి యువత సన్మార్గంలో నడువాలని ములుగు డీఎస్పీ యువతకు సూచించారు. ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో మత్తు పదార్థాలపై యువతకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిశ్యత్తు యువత పైనే ఆధారపడి ఉందని అన్నారు. ములుగు సీఐ మేకల రంజిత్ కుమార్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలైన గంజాయి వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. యువత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత కోచింగ్ సెంటర్లను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తు కు బంగారు బాటలు వేసుకో వాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో ములుగు ఎస్సై రామక్రిష్ణ, యువతీ యువ కులు పాల్గొన్నారు.



# శివరాత్రి జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## -అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : మహాశివరాత్రి జాతర నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ అధికా రులను ఆదేశించారు. మంగళవారం పాలకుర్తి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో స్వయంభూ శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని దేవస్థాన ఈవో లక్ష్మీ ప్రసన్న అధ్యక్షతన శివపార్వతుల కళ్యాణం సందర్భంగా చేపట్టే జాతర ఏర్పాట్లను సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టా లన్నారు. వేసవికాలం కావడంతో తాగునీరు కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని, భక్తులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్సైజ్ అధి కారులు అక్రమ మద్యం అమ్మకాలను అరికడుతూ నియంత్రణకై



చర్యలు తీసుకుంటూ నిరంతరం పర్యవేక్షించా లన్నారు. ఫైర్ అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షణలో ఉండాలన్నారు. పోలీస్‌శాఖ బందోబస్తు పకడ్బందీగా చేపట్టాల న్నారు. అనంతరం దేవస్థానం ఆవరణలో చేపడు తున్న



ఏర్పాట్లను కార్యనిర్వహణ అధికారిని అడిగి తెలుసు కున్నారు. చెత్తాచెదారం, ముళ్లకంపలను తొలగించాలని, ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చలువ పందిళ్లు విరివిగా వేయా లన్నారు. సమీక్షా సమావేశంలో స్టేషన్ ఘనపూర్ ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, ఎంపీడీవో రాములు, ఎక్సైజ్ అధికారి సంతోష్‌రెడ్డి, డాక్టర్ రవిరాథోడ్, ఫైర్ అధికారి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన దరఖాస్తులో తప్పుల సవరణకు అవకాశం

## - బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్‌రషీద్

వరంగల్ కార్పోరేషన్, మార్చి 5 (ప్రభాతవార్త) : ప్రజాపాలన దరఖాస్తులో తప్పుల సవరణ, స్వీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని బల్దియా అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్ అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల సవరణ, దరఖాస్తుల స్వీకరణకు అనుసరించాల్సిన మార్గదర్శకాలపై ఈ-సేవ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్‌లతో ఏర్పాటు చేసిన అవగాహా కార్యక్రమంలో అదనపు కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగిన సూచనలు చేశారు. ఈసందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర చీఫ్ సెక్రటరీ, కలెక్టర్, ఇన్‌చార్జి కమీషనర్ ఆదేశాల మేరకు గతంలోస్వీకరించిన దరఖాస్తుల్లో తప్పుల సవరణ చేయడంతోపాటు ప్రజాపాలన పోర్టల్‌లోట పేరులేని వారు దరఖాస్తులను హన్మకొండ జిల్లా బల్దియా పరిధిలో 6కేంద్రాలు, వరంగల్ జిల్లా పరిధికి సంబంధించి 6కేంద్రాలు మొత్తం 12కేంద్రాల్లో స్వీకరిస్తారని, గతంలో దరఖాస్తు చేసినవారు ఆయా కేంద్రాలకు ఆధార్‌కార్డు, మొబైల్ నంబర్, రేషన్‌కార్డు, గ్యాస్ సంబంధిత జిరాక్స్ పత్రాలు వెంట తీసుకెళ్లి సవరణ చేసుకోవాలని, సవరణకు ఎలాంటి దరఖాస్తు ఫారం అవసరం లేదని, ఆపరేటర్లు నేరుగా సవరణ చేస్తారని, ఇందుకు సంబంధించిన సమాచారాన్ని వేర్వేరు రిజిష్టర్‌లో నమోదు చేస్తారని, ప్రజాపాలన పోర్టల్‌లో పరిశీలన తరువాత అవసరం మేరకు దరఖాస్తు ఫారం ఇస్తారని, ప్రజలు కేంద్రాలకు ఎలాంటి దరఖాస్తు ఫారాలు తీసుకుని రాకూడదని, ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు సంబంధిత ధ్రువపత్రాల జిరాక్స్ పత్రాలతో రావాలని, ఆరు గ్యారంటీలలో ఏ సవరణ కోరుతున్నారో స్పష్టంగా తెలియచేయాలన్నారు.



ఆపరేటర్‌లు లాగిన్‌లలో ఏ సవరణ కోరుతున్నారో స్పష్టంగా తెలియచేయాలన్నారు. ఆపరేటర్‌లు లాగిన్‌లను దుర్వినియోగపరిస్తే కఠినచర్యలు తప్పవని, అద్దెకు ఉండేవారు సదరు అద్దె ఇంటి వివరాలు ఇవ్వడం వల్ల ఇంటి యాజమాన్యాలకు ఎలాంటి నష్టం ఉండదని, గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో 95శాతం దరఖాస్తులను స్వీకరించామని కొత్తగా దరఖాస్తు చేసుకోని వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని అదనపు కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ కృష్ణారెడినడ, ఐటీ మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

**-బల్దియా పరిధిలో దరఖాస్తు సవరణ స్వీకరణ కేంద్రాలు..:** కాజీపేట సర్కిల్ ఆఫీస్-2, ఈ-సేవ సుబేదారి వాటర్ ట్యాంక్, ఈ-సేవ నక్కలగుట్ట కార్యాలయం, మడిలీ బజార్ కమ్యునిటిహాల్, ఈ-సేవా అశోక్ సర్కిల్, ఈ-సేవా నయీంనగర్.

**- వరంగల్ పరిధిలోని కేంద్రాలు..:** జీడబ్ల్యుఎంసీ-బల్దియా ప్రధాన కార్యాలయంఈ-సేవ పోచమ్మ మైదాన్‌కాశీబుగ్గ సర్కిల్ కార్యాలయం-1ఈ-సేవ హెడ్‌పోస్టాఫీసుఈ-సేవ శివనగర్ఈ-సేవ కరీమాబాద్

# పోచమ్మకుంటను మోడల్ డివిజన్‌గా మారుస్తా

## -పశ్చిమ ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త-బాలసముద్రం: 54వ డివిజన్ పోచమ్మ కుంటను మోడల్ డివిజన్‌గా మారుస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేం దర్‌రెడ్డి అన్నారు. డివిజన్ పర్యాటనలో భాగంగా అభివృద్ధి పనులను మంగళ వారం ప్రారంభించారు.



హనుమాన్ దేవాలయం ఎదుట అపూర్వ ఎంక్లేవ్ వద్ద 20లక్షలతో పైపులను అభివృద్ధి పనులను ప్రారంభించారు. మహిళా సంఘాలకు, వడ్డె సంఘాలకు ఉప్పర కుల సంఘాలకు కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తానని అన్నారు. కాలనీలో తిరుగుతూ రోడ్లు, డ్రైన్‌ను మున్సిపల్ ఏఈడీఈలతో కలిసి పరిశీలించారు. అలాగే డివిజన్‌లో పోచమ్మ స్మశాన వాటికను మోడల్ స్మశాన వాటికను చేస్తానని డివిజన్‌ను మోడల్ డివిజన్‌గా మారుస్తానని అన్నారు. అవసరమైన వాటికి ప్రతిపాదనలు తయారు చేయాలని ఏఈడీఈలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు వేముల శ్రీనివాస్ గుంటి కుమార్, కూర సురేందర్, మాజీ కార్పొరేటర్లు తాడిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్, డివిజన్ అధ్యక్షులు కొండుక ప్రదీప్‌కుమార్, నల్ల సత్యనారాయణ, గుంటి స్వప్న, వరుణ్‌గౌడ్, సుమన్, సురేష్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి బాంబే హైకోర్టు తీర్పు

## -జీవిత ఖైదును రద్దు చేసిన న్యాయస్థానం

## -మావోయిస్టులతో లింకుల కేసులో అరెస్టు

## -2017లో సాయిబాబాను దోషిగా తేల్చిన సెషన్స్ కోర్టు

ప్రభాతవార్త- బాలసముద్రం: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ సాయిబాబాను బాంబే హైకోర్టు నిర్దోషిగా తేలింది. ఆయనకు విధించిన జీవిత ఖైదును రద్దు చేసింది. ఈ మేరకు మంగళవారం ఉదయం బాంబే హైకోర్టు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో మహారాష్ట్ర పోలీసులు ప్రొఫెసర్ సాయిబాబాను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. ఢిల్లీలోని ఆయన నివాసంలో మావోయిస్టు సాహిత్యం దొరికిందని ఆరోపించారు. ఆయనను గడ్చిరోలి సెషన్స్ కోర్టులో హాజరుపరిచారు. 2017లో సెషన్స్ కోర్టు ఆయనను దోషిగా తేల్చి జీవిత ఖైదు విధించిందన్నారు. అనారోగ్యంతో వీల్ చెయిర్‌కే పరిమితమైన ప్రొఫెసర్ సాయిబాబా ప్రస్తుతం నాగ్‌పూర్ జైలు శిక్ష అనుభవిస్తున్నారు. సెషన్స్ కోర్టు తీర్పుపై ఆయన బాంబే హైకోర్టును ఆశ్రయించగా 2022 అక్టోబర్ 14న ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటించింది. సెషన్స్ కోర్టు తీర్పును కొట్టేసింది. అయితే, ఈ కేసులో మహారాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేయగా... బాంబే హైకోర్టు తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కన పెట్టింది. మరోసారి విచారణ జరపాలని బాంబే హైకోర్టుకు సూచించింది. దీంతో మళ్లీ విచారించిన బాంబే హైకోర్టు తాజాగా మంగళవారం ప్రొఫెసర్ సాయిబాబాను నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు వెలువరించింది.

# వరంగల్ వార్త

# టీఎస్ఐసెట్ నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, మార్చి 5 (ప్రభాతవార్త) :




తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో కేయూ 2024విద్యాసంవత్సరంలో ఎంబీఏ/ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కొరకు నిర్వహిస్తున్న టీఎస్ ఐసెట్-2024 నోటిఫికేషన్‌ను కేయూ వీసీ, ఐసెట్ చైర్మన్ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం టీఎస్ఐసెట్ 2024కార్యాలయంలో అధ్యక్షతన నిర్వహించిన సెట్ కమిటీ మొదటి సమావేశంలో కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి, రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఇతరులతో కలిసి విడుదల చేశారు. 2024విద్యాసంవత్సరంలో ఎంబీఏ/ఎంసీఏ కోర్సులలో ప్రవేశాల కొరకు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్న టీఎస్ఐసెట్-2024 కోసం విద్యార్థులు తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈనెల 7వ తేదీ నుంచి ఏప్రిల్ 30వ తేదీ లోపు సమర్పించవచ్చునని, ఇతరులు రూ.750, ఎస్సీ,ఎస్టీ, దివ్యాంగులు రూ.550 రుసుము చెల్లించి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చునని, రూ.550 దరఖాస్తు రుసుము చెల్లించి దరఖాస్తులు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చునని, రూ.250 అపరాధ రుసుంతో మే నెల 17వ తేదీ వరకు, రూ.500 అపరాధ రుసుముతో మే నెల 27వ తేదీ వరకు సమర్పించవచ్చునని, మేనెల 28వ తేదీనుంచి హాల్ టికెట్‌లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునని నోటిఫికేషన్‌లో వెల్లడించారు. ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షా జూన్ నెల4వ తేదీన 2సెషన్‌లు, జూన్‌నెల 5వ తేదీన ఒక సెషన్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా జూన్ నెల 15వ తేదీన ప్రాథమిక కీ జూన్ 16నుంచి 19మధ్య ప్రాథమిక కీలో వచ్చిన అభ్యంతరాల స్వీకరణ ఉంటాయని, చివరి కీ ఫలితాలను జూన్ 28వ తేదీన విడుదల చేస్తున్నట్లు అందులో పేర్కొన్నారు. 15వ సారి సెట్ నిర్వహణ కేయూ చేపడుతుందని, కన్వీనర్ ఆచార్య ఎస్.నరసింహాచారి వెల్లడించారు. కార్యక్రమంలో పూర్వపు కన్వీనర్ ఆచార్య పి.వరలక్ష్మీ, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్, డీన్ ఆచార్య పి.అమరావేణి, పాఠ్య ప్రణాళిక అధ్యక్షులు ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య ఎం.సదానందం, డాక్టర్ సిహెచ్.రాధిక ఉన్నారు

# కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సిపిఐ అగ్రనేతల భేటీ

## -వరంగల్ పార్లమెంట్ స్థానం కోసం పట్టు

ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ:



కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సిపిఐ అగ్రనేతలు మంగళవారం మధ్యాహ్నం భేటీ అయ్యారు.రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ స్థానం ఇండియా కూటమిలో భాగంగా తమకు కేటాయించాలని వారు కోరారు.మల్లికార్జున్ ఖర్గేతో సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు రామక్రిష్ణ పాండా భేటీ అయ్యారు.ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్రంలో పొత్తులో భాగంగా ఒక స్థానం సిపిఐకి కేటాయించి అంశంపై వారు చర్చించారు.తెలంగాణలోని వరంగల్ ఎంపి స్థానం విషయమై ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ దృష్టికి తీసుకురావడం జరిగిందని,తమకు బలమున్న వరంగల్‌ను తప్పక కేటాయించాలని వారు గుర్తు చేశారు.కాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో యాత్రలో ఉన్నారని,ఆయన రాగానే నిర్ణయం తీసుకుంటామని మల్లికార్జున్ ఖర్గే సిపిఐ నాయకులకు హామీ ఇచ్చారు

జనగామ వార్త



# కోరిన కోర్కెలు తీర్చే సిద్దేశ్వరుడు

- నేటి నుంచి

## సిద్దులగుట్టలో బ్రహ్మోత్సవాలు

బచ్చన్నపేట, మార్చి5 ప్రభాతవార్త :

భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతున్న బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 6 (బుధవారం) నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు అంగరంగ వైభవంగా ముస్తాబైంది. నాలుగురోజుల పాటు సిద్దులగుట్టలో వైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలలో శివపార్వతుల కళ్యాణం, అగ్నిగుండాల ప్రవేశం మొదలగు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ వర్గాలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయ సమీపంలోని విశాలమైదానంలో నిర్మించిన కళ్యాణ మండపంతోపాటు సిద్దేశ్వరస్వామి కొలువుదీరిన ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. బ్రహ్మోత్సవాల నేపథ్యంలో హైదరాబాద్, జనగామ, యాదగిరిగుట్ట, భువనగిరి తదితర ప్రాంతాలనుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం సిద్దేశ్వరస్వామి ఆలయానికి ఆర్టీసీ ప్రత్యేకంగా బస్సు సౌకర్యం కల్పించింది. అంతేగాకుండా మండలకేంద్రమైన బచ్చన్నపేట నుంచి ఆటోలు నడుస్తాయి. ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో చిందం వంశీ తెలిపారు.



- నిత్య కార్యక్రమాల వివరాలు..:

ఈనెల 6న ఉదయం గంగపూజ, రుత్విక సన్మానం, శతరుద్రాభిషేకం, మంత్రపుష్పం, మంగళహారతి, తీర్థప్రసాద వినియోగం ఉంటుందని, 7న మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, బిల్వార్చన, మంగళహారతి, మంత్రపుష్పం, రుద్రహోమం, శతరుద్రాభిషేకం, మంగళహారతి, మంత్ర పుష్పం, తీర్థప్రసాద వినియోగం ఉంటుందని, 8న మహాశివరాత్రి ప్రాతఃకాలం, మహన్యాస రుద్రాభిషేకం, సామూహిక రుద్రాభిషేకం, దిష్టికుంభం, శ్రీభద్రకాళి వీరభద్రేశ్వరస్వామి ఆహ్వానం, రాత్రి 7.01గంటలకు శివపార్వతుల కళ్యాణం, రాత్రి లింగోద్భవకాల పూజ, అగ్నిగుండ ప్రజ్వలన, భద్రకాళి పూజ ఉంటుంది. 9న తెల్లవారుజామున 5గంటలకు అష్టదిక్పాల పూజ, బలిహరణ, అగ్నిపూజ, అగ్నిగుండ ప్రవేశం, ఉదయం 8గంటలకు గెల్లు ఆశీర్వాదము వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆలయ ఈవో చిందం వంశీ, ఆలయ ప్రధాన పూజారి ఓం నమఃశివాయ తెలిపారు.

## నేటి నుంచి ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం

జనగామ టౌన్, మార్చి5 ప్రభాతవార్త :



ఈనెల 6వ తేదీ (బుధవారం) నుంచి ప్రజాపాలన సేవా కేంద్రం ప్రారంభం కానున్నట్లు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు ప్రభుత్వ పథకములు పొందుటలో ఏమైనా సమస్యలు ఉన్నచో (200 యూనిట్లు ఉచిత విద్యుత్ పొందుటలో గానీ, రూ.500లకు గ్యాస్ సిలెండర్ పొందుటలో గానీ) రేషన్‌కారున నెంబర్‌లో, గ్యాస్ వినియోగదారు సంఖ్యలో, విద్యుత్ బిల్లు సర్వీసు నెంబరులో గానీ పొరపాట్లు ఉన్నట్లయితే రేషన్‌కార్డు, గ్యాస్‌బుకిలెట్‌లో 17అంకెల వినియోగదారు సంఖ్య (సంబంధిత గ్యాస్ ఏజెన్సీ వద్ద నమోదు చేసుకొని రాగలరు), విద్యుత్ బిల్ జిరాక్స్ కాపీలు (దరఖాస్తుతో తీసుకొని రాగలరు), ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్‌తో లింకు చేయబడిన ఆధార్ నంబర్, ప్రజాపాలన దరఖాస్తుకు లింకు చేయబడిన మొబైల్‌నంబర్ వివరాలతో ఆయా మండలాల మండల ప్రజాపరిషత్ కార్యాలయాలలో సంప్రదించాలని తెలిపారు.

## సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల బందోబస్తును పరిశీలించిన డీసీపీ

బచ్చన్నపేట, మార్చి5 ప్రభాతవార్త :



బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి(బుధవారం)నుంచి ప్రారంభం కానున్న సందర్భంగా ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పాట్లను జనగామ వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం ఏసీపీ దామోదర్‌రెడ్డితో కలిసి సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా సీఐ సాయిరమణ, బచ్చన్నపేట ఎస్ఐ సతీష్‌ను వివరాలు అడిగి తెలుసుకుని తగిన సూచనలు, సలహాలు అందచేశారు. అదేవిధంగా సిద్దేశ్వరస్వామి టెంపుల్ పార్కింగ్‌స్థలం, ఆలయ ప్రాంగణాన్ని, అగ్నిగుండ స్థలాన్ని పర్యవేక్షించారు. అనంతరం డీసీపీ సీతారం ఏసీపీ దామోదర్‌రెడ్డి, సీఐ సాయిరమణతో కలిసి సిద్దేశ్వరస్వామికి ప్రత్యేకపూజలు చేసి ఆశీర్వచనములు తీసుకున్నారు. సిద్దేశ్వరస్వామి ఆలయ కార్య నిర్వహణ అధికారి చిందం వంశీ, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వామివారి సేవలో నిజమైన భక్తుడు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి మండలకేంద్రంలో శుక్రవారం నుంచి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో జరగబోయే శివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించడానికి వచ్చి స్వామిని దర్శించుకుని హంగు ఆర్భాటం లేకుండా నేలపై కూర్చొని సలహాలు, సూచనలు అందించిన జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ ను చూసి అక్కడున్న భక్తులు ఆయనకున్న భక్తికి, నిర్వహిస్తున్న విధులకు ఇస్తున్నటువంటి గౌరవాన్ని పలువురు ప్రశంసిస్తూ కొనియాడారు.



## రఘునాథపల్లి మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :



రఘునాథపల్లి మండల నూతన ప్రెస్‌క్లబ్ ఎన్నిక మంగళవారం మండలకేంద్రంలోని ఏఎస్ఆర్ గార్డెన్‌లో ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులంతా కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన ప్రెస్ అధ్యక్షునిగా ఆకుల మహేష్, ప్రధాన కార్యదర్శిగా కందుల అనిల్, కోశాధికారిగా కొన్నె సతీష్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మహేశ్ మాట్లాడుతూ ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులందరి సహకారంతో జర్నలిస్టుల హక్కులు, సంక్షేమంకోసం పోరాడుతానని తెలిపారు. తమకు బాధ్యతలు అప్పగించిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ముందుగా ఇటీవల కమిటీ సభ్యుడు రాసమల్ల యాకస్వామి మృతికి సంతాప సూచకంగా రెండునిముషాలు మౌనం పాటించారు. మేకల రవి, బంధరవీందర్, పుల్లరవి, దస్తగిరి, కొలుపులరవి, సుంకరి శ్రీనివాస్, నానగోని శ్రీనివాస్, మోదుగు శ్రీనివాస్, పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్షప్యాడ్‌ల అందచేత

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి మండలంలోని కేజీబీవీ అన్ని హైస్కూల్స్ పదవ తరగతి విద్యార్థులకు అంతేకాకుండా ఇతర మండలాలు రాయపర్తి, కొడకండ్ల మండలాలకు కూడా పదవ తరగతి విద్యార్థులకు పరీక్షాప్యాడ్‌లు, స్కేల్స్, పెన్నులు సెట్ 1500మందికి అందచేసి చదువులో మంచి ఉత్తీర్ణులు కావాలని, 10జీపీఏ సాధించాలని, చదువుకున్న స్కూల్స్‌కి మంచి పేరు తేవాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకులు గంట రవీందర్ సూచించారు.

## గుడుంబా తయారీ చట్టరీత్యా నేరం

తరిగొప్పుల, మార్చి5 ప్రభాతవార్త :

ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారుచేయడం చట్టప్రకారం నేరమని ఎస్ఐ అయ్యల శ్వేత అన్నారు. మండలకేంద్రంలోని బొత్తలపర్రె పరిధిలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ముండావర్ అనసూయ తన వ్యవసాయ బావివద్ద అక్రమంగా గుడుంబా తయారు చేస్తుందనే పక్కా సమాచారం ప్రకారం మంగళవారం దాడి నిర్వహించగా నాలుగు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని గుడుంబా తయారి సరుకును ధ్వంసంచేసి కేసునమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ ఆంక్షలను బేఖాతరు చేస్తూ ఎవరైనా గుడుంబా తయారు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు.

## భవన నిర్మాణ కార్మికులు మెలకువలు పాటించాలి

రఘునాథపల్లి, మార్చి5 ప్రభాతవార్త :



మారుతున్న కాలానికి అనుగుణంగా భవన నిర్మాణ కార్మికులు ఇండ్ల నిర్మాణంలో మెళకువలు పాటించాలని భవన నిర్మాణ కార్మిక ట్రైనర్ వేణుగోపాల్ అన్నారు. మండలంలోని కంచనపల్లిలో లేబర్ కార్డు కలిగి ఉన్న 18సంవత్సరాల నుంచి 45సంవత్సరాల వయసుగల భవన నిర్మాణ కార్మికులకు తెలంగాణ భవన నిర్మాణశాఖ ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ వారిచే లేబర్‌కార్డు కలిగి వున్న కార్మికులకు భవన నిర్మాణాల కట్టడాలపై మెళకువలను నేర్పించేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ కార్మికుడు లేబర్‌కార్డు తీసుకోవాలని, ఏదైనా ప్రమాదం జరిగినచో రూ.2లక్షల ఇన్సూరెన్స్ వస్తుందని, దీంతో ప్రమాదాల బారినపడిన కుటుంబాలకు లేబర్‌కార్డు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులు మెళకువలు నేర్చుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న కార్మికులకు 15రోజులకు రూ.4500, టీషర్ట్ ఇవ్వడంతోపాటు సర్టిఫికెట్ అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వెలిశాల సుధాకర్, ఆయా గ్రామాల భవన నిర్మాణ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం

బచ్చన్నపేట, మార్చి5 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కొడ్వటూరు సిద్దేశ్వరస్వామి దేవస్థానం వద్ద జరగబోయే మహాశివరాత్రి ఉత్సవాల జాతరకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఆహ్వానం పలుకుతూ ఆహ్వానపత్రికను అందచేశారు. ఈసందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని వారు కోరారు. ఈసందర్భంగా ఈవో వంశీ, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్, సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు గంగం సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ అధ్యక్షతన ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మహిళా సాధికారత సెల్ కన్వీనర్ డా.టి.సుమతి కళాశాల ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ ముఖ్య అతిథి పి.శిరీష, నర్సంపేట సివిల్ కోర్ట్ జడ్జి అతిథి డా.యల్.విద్య, దర్మాటోలాజిస్ట్ కాకతీయ మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ మల్లం పద్మ అందరికి స్వాగతం పలికారు. కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన, ప్రార్థన గీతంతో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా.మల్లం నవీన్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని ఉన్నతమైన విద్యను అభ్యసించి తమ కుటుంబానికి, సమాజానికి మార్గదర్శకం కావాలని సూచించారు. నేడు మహిళలు పురుషులతో పాటు అన్ని రంగాల్లో సమానంగా రాణిస్తున్నారని తెలిపారు. విద్యార్థినిలు,



మహిళలు ధైర్యంతో సమస్యలను ఎదుర్కోవాలని సూచిస్తూ ఆత్మబలంతో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. నేడు మహిళలు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు కార్పొరేట్ రంగంలో, వ్యాపార రంగంలో, క్రీడారంగంలో తమ ప్రాధాన్యత కనబరుస్తున్నారని తెలిపారు. గౌరవ అతిథి డా.యల్. విద్య మాట్లాడుతూ అందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని రంగాలలో ముఖ్యంగా విద్యారంగంలో విద్యార్థినుల సంఖ్య గత కొన్ని సంవత్సరాలుగా క్రమంగా పెరుగుతుందని తెలుపుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని తెలిపారు. కళాశాల విద్యార్థిని విద్యార్థులకు చర్మ సంబంధిత ఏమైనా ఇబ్బందులు ఉంటే తన క్లినిక్‌లో ఉచిత వైద్య సంప్రదింపు కల్పిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత సెల్ సభ్యులు డా.టి.సుమతి, డా.జి.ప్రసూన, ఎం.శైలజ, యన్.స్వరూపరాణి, ఎండీ షహీన్‌సుల్తానా ఏ.లావణ్యతో పాటు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.ఎ.శ్రీనాథ్, తోట రమేష్, యల్ సత్యనారాయణ, డా.బి.విష్ణుకుమార్, డా.ఐ.శివనాగశ్రీను, డా.లకన్‌దసింగ్, యం. సురేందర్, డా.వి.పూర్ణచందర్, యం. సమ్మయ్య, డా.బి.రమేష్, డా.ఆర్. కుమారస్వామి, టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

### విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త



విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని లింగగిరి గ్రామ క్రాస్ రోడ్‌లో మగళవారం తెల్లవారుజామున నెలకొంది. శివరాత్రి సమ్మయ్య అనే వ్యక్తి కూలి పనితో పాటు కూరగాయలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటాడు అన్నారు. ఇదే క్రమంలో రోజు మాదిరిగా భోజనం చేసి పడుకున్నాక తెల్లవారుజామున ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు ఏర్పడ్డాయి. ఈ మంటల్లో ఇల్లు పూర్తిగా కాలిపోయింది అన్నారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న నగదు రూపాయలు లక్ష 55వేలు ఏడుకొండల బియ్యం ఇతర వస్తువులు పూర్తిగా కాలిపోయి కట్టుబట్టలతో మిగిలారన్నారు. ఈ ప్రమాదంలో సుమారు 5లక్షల పైగా ఆస్తి నష్టం వాటిలిందన్నారు. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కాగా బాధితుని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### విద్యుత్ సిబ్బంది ఉత్తమ సేవలకు సన్మానం

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:



విద్యుత్ శాఖలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటు మెరుగైన విద్యుత్ సేవలందించిన విద్యుత్ సిబ్బంది లైన్‌మెన్, జూనియర్‌లైన్ మెన్‌లు శాలువాలతో ఘనంగా సన్మానం అందుకున్నారు. జాతీయ లైన్‌మెన్ దినోత్సవంను పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ కార్యాలయంలో విద్యుత్ ఏఈ మహేంద్రబాబు అధ్యక్షతన నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మహబూబాబాద్ డివిజనల్ ఇంజనీరు విజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా డిఈ విజయ్ ఉత్తమసేవలందించిన లైన్‌మెన్ తిరుపతిరెడ్డి, జూనియర్‌లైన్‌మెన్‌లు మహ్మద్ సామద్, జి.రవి, జి. సతీష్,లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు విద్యుత్ సిబ్బంది ఎండలు, వానలు, చలిని సైతం లెక్కచేయక గ్రామాలలో, పట్టణంలో ప్రజల అవసరాలకు అందుబాటులో ఉంటు మెరుగైన సేవలు అందిస్తున్నారని, వారి సేవలు మరువలేనివని ఆయన సూచించారు. ఉత్తమ సేవలు అందించిన ప్రతి ఉద్యోగి సమాజంలో గుర్తుండి పోతారని కొనియాడారు. విధులలో ప్రమాదాలు చోటుచేసుకోకుంగా నైపుణ్యంగా వ్యవహరించాలని, ప్రమాదాల భారిన పడకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, తదితరులున్నారు.

### పెండింగ్ రుణాలను వెంటనే విడుదల చేయాలి

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:

పెండింగ్‌లో ఉన్న రుణాలను వెంటనే విడుదల చేసి అందించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్య హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో మంగళవారం ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు గత2020-21 యేడాదికి గాను ఐటిడిఏ నిధుల ద్వారా కార్పోరేషన్ రుణాలు మంజూరు చేస్తు మండల వ్యాప్తంగా 160మంది గిరిజనులను ఎంపిక చేయడం జరిగిందన్నారు. కాని ఇప్పటి వరకు నిధులు విడుదల కాలేదని, ఇతర మండలాలలో అర్హులైన వారికి రుణాలు అందించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అర్హులైన 160మంది గిరిజనులకు నిధులు మంజూరుకు కృషి చేయాలని లేనియెడలా సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు మాళోత్ శాంతికుమార్, నాయకులు భూక్య పూల్‌సింగ్, లబ్ధిదారులు జాటోత్ మంగిలాల్, నూనావత్ రమేష్, తదితరులున్నారు.

### జయముఖి విద్యార్థులచే ఎన్నికల అవగాహన సదస్సు

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త




స్థానిక నర్సంపేట జయముఖి అటానమస్ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణంలో మంగళవారం జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఓటు యొక్క ప్రాముఖ్యత గ్రామ ప్రజలకు తెలియజేయ డానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కళాశాల యాజమాన్యం శ్రీశంకర్‌రెడ్డి, సారయ్యలు ఓటు హక్కు వినియోగంపై అవగాహన పరిచారు. ఓటు అనే రెండక్షరాల పదం దేశ చరిత్రనే మార్చేస్తుందని, కుల, మత, ప్రాంత లింగ, జాతి బాష అనే బేదం లేకుండా దేశంలో నివసించే 18 సంవత్సరాలు నిండిన పౌరులు అందరికి భారత రాజ్యాంగం ఆర్టికల్ 326 ద్వారా ఓటు హక్కును కల్పిస్తున్నదని, ఓటు వేసిన అభ్యర్థులను ఓటర్లు అని పిలుస్తారన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు పునాది, దేశ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్ణయించడానికి ఓటు ఉపయోగపడుతుందన్నారు. డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకోకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కళాశాల విద్యార్థులు ర్యాలీ తీశారు. కళాశాల యాజమాన్యం శంకర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వీ.జానకి, వైస్ ప్రిన్సిపాల్ డా.పి.శివరావు, అకాడమీ డీన్ ఎండి.హమీద్‌పాషా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సతీషన, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

### అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఫిర్యాదు

దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త

అదనపు కట్నం కోసం వేధిస్తున్నారంటూ ఓ బాధితురాలు మంగళవారం దుగ్గొండి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దుగ్గొండి గ్రామానికి చెందిన అడప కోమల బుచ్చయ్య దంపతుల కుతూరు నాగరాణిని నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన జల్లి శారద బుచ్చయ్య దంపతుల కుమారుడు నరేష్‌కు ఇచ్చి వివాహం జరిపించారన్నారు. ప్రస్తుతం వీరికి ముగ్గురు సంతానం ఉన్నారన్నారు. ముందుగా ఒప్పుకున్న కట్నకానుకలు వివాహం అప్పుడే ఇచ్చారన్నారు. కాగా గత కొద్ది రోజులు నుండి అదనపు కట్నం తెవాలంటూ అత్తమామా, భర్త వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఈ క్రమంలో తన సోదరుడుని తలకు కొట్టగా తలకు గాయం అయిందన్నారు. ఇదుకు కారుకులైన వారిపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఫిర్యాదులో పేర్కొంది. కాగా బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పరమేష్ తెలిపారు.

### గట్టమ్మ ఏ గట్టువైపో ప్రభుత్వమే తేల్చాలి

నర్సంపేట, మార్చి 5, ప్రభాతవార్త



ఇటీవల కాలంలో ములుగు జిల్లా మండలంలోని జాకారం గ్రామంలో గట్టమ్మ దేవాలయం పూజారుల విషయంలో సోమవారం నాడు ముదిరాజ్‌లకు నాయకపోడులకు మధ్య ఘర్షణతో తోపులాట పోలీసుల కళ్ళ ఎదుటే జరిగింది. దీనికి సాక్ష్యం అక్కడ తీసిన ఫోటోలే చెప్తుతున్నాయి. మరి వాళ్ల ముందు జరిగిన ఈ ఘటనలో కేవలం ముదిరాజ్‌లపైనే కేసు పెట్టడం ఎంత వరకు సబబు అని మేపా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అన్నారు. అనంతరం కృష్ణ ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణ మధ్యంతర ఉత్తరువులు ముదిరాజ్‌లకు ఇవ్వగా పూజా కార్యక్రమాలు కోసం గట్టమ్మ దగ్గరకు వెళ్లి కొబ్బరికాయలు కొడుతున్న ముదిరాజ్‌లను అక్కడ ఉన్న నాయకపోడు వారు తోసేసి ఘర్షణకు దారితీసారు. ఇందులో ఇరు వర్గాల వారికి గాయాలు అయ్యాయి. ఘర్షణకు ప్రేరేపించిన నాయకపోడు వారిపైనే కేసులు పెట్టాల్సింది పోయి కేవలం ముదిరాజ్‌లపైనే అట్రాసిటీ కేసు పెట్టడం ఎంత వరకు న్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించాలని, ప్రభుత్వం పక్షపాతి వైఖరి పాటించడం సబబు కాదని, కోర్టు ఆర్డరును అమలు పరచాలని ఆయన కోరారు.

### సిఐ, ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు

చెన్నారావుపేట, మార్చి 5, ప్రభాతవార్త

నెక్కొండ సర్కిల్ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన గూడ అరుణ్‌కుమార్‌లను నిన్న రాత్రి కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు చెన్నారావుపేట పోలీస్ స్టేషన్‌కి వెళ్లి నూతన సిఐ, ఎస్ఐ గూడ అరుణ్‌కుమార్‌లని కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఎంపిటిసి, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయా గ్రామాల మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపిటిసిలు, యువజన కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# స్వామి వారి ఆలయంలో మంత్రి శ్రీధర్‌బాబు దంపతులకు ప్రత్యేక పూజలు



**కాళేశ్వరం, మార్చి 5, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర ఆలయంలో మంగళవారం కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు-శైలజ రామయ్యర్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఇరువురి పేర్లపై ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకం చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటీసీ రేవెళ్లి మమత, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకరి రాజబాపు, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షఖీల్, ఉపాధ్యక్షులు షేక్ బాబా, సీనీయర్ నాయకులు మాచెర్ల సారయ్య, షేక్ హైదర్, సుంకరి సీతయ్య, యూత్ అధ్యక్షులు, నిట్టూరి నగేష్, మాజీ వార్డు సభ్యులు లేతకారి కవిత, యూత్ నాయకులు మాచెర్ల అరుణ్, పెండ్యాల సంతోష్, మైనార్టీ నాయకులు ఫరీద్‌లు పాల్గొన్నారు.




# గ్యాస్ సిలిండర్ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే



**భూపాలపల్లి రూరల్, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేయటం జరుగుతుందని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. అభయహస్తం గ్యారంటీల భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రూ. 500కే గ్యాస్ సిలిండర్ పంపిణా కార్యక్రమం మంగళవారం పట్టణంలోని 24, 25వ వార్డులలో కారల్‌మార్క్స్ కాలనీలో కమీషనర్ ఆద్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు రూ. 500లకే గ్యాస్ సిలిండర్‌ల పంపిణీ కార్యక్రమంను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన అనంతరం ఆరు గ్యారంటీలకు అమలు చేస్తామని ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి దశల వారిగా అమలు చేయటం జరుగుతుందన్నారు. ఇప్పటికే కొన్ని హామీలను అమలు చేయగా తాజాగా పేదింటి మహిళల కోసం రూ. 500లకు గ్యాస్ సిలిండర్‌లను అందజేస్తున్నామన్నారు. ఈ పథకం ద్వారా పేద మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు సిరుప అనిల్, దాట్ల శ్రీనివాస్, ముంజాల రవీందర్, నాయకులు కంకటి రాజవీరు,అప్పం కిషన్, బుర్ర కోంరయ్య, అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# గౌతంరెడ్డి జన్మదిన వేడుకలు జరిపిన అభిమానులు



**భూపాలపల్లి రూరల్, మార్చి05, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు, జిఎంఆర్ఎం ట్రస్ట్ సెక్రటరీ జనరల్ గండ్ర గౌతంరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కట్ల పూర్ణచందర్, టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గెద్దెడ రాము ఆద్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో యుగేంద్రాచారి, కటకం విజయ్‌కుమార్, విష్ణు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గండ్ర గౌతంరెడ్డి యువసేన బోజ్జం ప్రవీణ్ ఆద్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించగా ఈ కార్యక్రమంలో యాకుబ్‌పాష, యుగేందర్ యాదవ్, దాట్ల రాజేందర్, బావండ్లపల్లి శోభన్, సాదు నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్యకు బయలు దేరిన రామదండు

**భూపాలపల్లి రూరల్, మార్చి05, ప్రభాతవార్త**

అయోధ్యకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి రామదండు మంగళవారం బయలు దేరగా బీజేపీ పట్టణ అద్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి జండా ఊపి ప్రారంభించారు. భూపాలపల్లి పట్టణంలోని భక్తాంజనేయస్వామి ఆలయం నుండి శ్రీరాముని జన్మభూమి అయోధ్యకు రామదండు బయలు దేరింది. అయోధ్యకు వెళుతున్న రామదండుకు ఉచితంగా భోజన, వసతి సదూపాయం కల్పించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎరుకల గణపతి, అనసూయ, రాములు, తిరుపతిరెడ్డి , రాంరెడ్డి, సంఘం దుర్గయ్య, కృష్ణమూర్తి, చంద్రమోహన్, రామస్వామి, సంపూర్ణచారి, గోగు లక్ష్మినారాయణ, భాష్కర్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 7న సమావేశంను విజయవంతం చేయాలి



**భూపాలపల్లి రూరల్, మార్చి05, ప్రభాతవార్త**

ఈనెల 07న వరంగల్‌లో జరిగే ఎంఎస్‌పి, ఎంఆర్‌పిఎస్ అనుబంద సంఘాల సమావేశంను విజయవంతం చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎంఎస్‌పి ఇంచార్జీ గాజుల బిక్షపతిఆ, ఎంఆర్‌పిఎస్ జిల్లా అద్యక్షులు బట్టు విజయ్‌కుమార్ కోరారు. పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ పరిధిలోని ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి అనుబంద సంఘాల సమావేశం నిర్వహించటం జరుగుతుందని, ఈ సమావేశంకు వ్యవస్థాపక అద్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిధిగా హాజరు అవుతున్నందున అత్యధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నోముల శ్రీనివాస్, దోర్నాల రాజేందర్, మంద తిరుపతి, దోర్నాల భరత్, అనిల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**కాళేశ్వరం, మార్చి 5, ప్రభాతవార్త**

మహదేవపూర్, కాళేశ్వరంలో 7నుండి 9వరకు జరిగే మహాశివరాత్రి త్సవాలను పురుస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు కాళేశ్వరంలో జరుగుతున్న పలు జాతర పనులను అదనపు కలెక్టర్ కె.వెంకటేశ్వర్లు మంగళవారం పరిశీలించారు. మహాశివరాత్రి జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా సకల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. వీఐపీ ఘాట్, మెయిన్ ఘాట్ వద్ద మహిళలు బట్టలు మార్చుకునేందుకు గదులు, షవర్స్ కూడా ఏర్పాటు చేశామని దేవస్థానం పరిసర ప్రాంతాల్లో, గ్రామంలోని రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో శానిటేషన్ చేయించాలని అధికారులకు సూచించారు.

**మూడు చోట్ల వాహనాల పార్కింగ్..**

శివరాత్రి జాతరకు ప్రయివేట్ వాహనాలలో వచ్చే భక్తులకు పార్కింగ్ చేసుకోవడానికి ఇబ్బంది కల్గకుండా మూడు చోట్ల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేవామని, మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ నుంచి వచ్చే భక్తులు హరిత హోటల్ దగ్గర కుడి , ఎడమ వైపున పార్కింగ్ చేసుకోవాలని, అలాగే వరంగల్, కరీంనగర్ నుండి వచ్చే భక్తులు హనుమాన్ దేవాలయం పక్కన, ఇప్పలబోర్ వద్ద పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మెయిన్ ఘాట్ పార్కింగ్ స్థలాల వద్ద మరుగుదొడ్ల పనులు కొనసాగుతున్నాయని, నేటి మధ్యాహ్నంలోగా పూర్తవుతాయని, మిగిలిన పనులు నేటిలోగా పూర్తి కావాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ల దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు

**కాళేశ్వరం, మార్చి 5, ప్రభాతవార్త**

మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రములు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు-శైలజ రామయ్యార్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలీలో గల శ్రీపాదరావు విగ్రహం వద్ద కేక్ కట్ చేసి, బాణసంచా పేల్చి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.

ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ..అన్యోన్య దంపతులకు మంథని ప్రాంతం నుండి కార్యకర్తల ఆశీర్వాదాలు ఎల్లప్పుడు దేవుడి రూపంలో ఉంటాయని వారన్నారు.

కార్యక్రమంలో ఎంపిటీసీ రేవెళ్లి మమత, గ్రామశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, మైనార్టీ జిల్లా జాయింట్ సెక్రటరీ షేక్ జానీ, ప్రచార కమిటీ అధ్యక్షులు షేక్ షకీల్, సీనీయర్ నాయకులు గందెసిరి సత్యనారాయణ, గందెసిరి మధుసూదన్, మంగాయి సదువలి, మాచర్ల సారయ్య, మైనార్టీ నాయకులు సమద్, నాయకులు వెంకటస్వామి, యూత్ నాయకులు నిట్టూరి నగేష్, మాచర్ల అరుణ్, లేతకారి రవి, వెన్నపురెడ్డి విజయ్, కావేరి రామక్రిష్ణ, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# హక్కులు, చట్టాలపై మహిళలు అవగాహన కలిగి ఉండాలి

మహబూబాద్(మరిపెడ),ప్రభాతవార్త

హక్కులు, చట్టాలపై ప్రతి మహిళ పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని మరిపెడ సెక్టార్ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం మున్సిపాలిటి పరిధిలోని ఒసి అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్నప్రసన చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ఆపద వచ్చినా ఎదుర్కొనే ధైర్యాన్ని కలిగి ఉండాలన్నారు. ఆపద సమయంలో షీటింను



లేదా పోలీస్‌లను సంప్రదించాలన్నారు. మహిళా సాధికారత కోసం నిరంతరం కృషిచేయాలన్నారు. అంగన్వాడి టీచర్ ముదిరెడ్డి శ్రీలత, హెల్పర్, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో రైతు మృతి

మహబూబాద్(మరిపెడ),మార్చి5,ప్రభాతవార్త



ప్రమాదవశాత్తు విద్యుత్ తీగెలు తగిలి యువరైతు మృతిచెందిన సంఘటన మంగళవారం మండలంలోని ఉల్లెపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఉల్లెపల్లి గ్రామానికి చెందిన ఆబోతు ఎల్లయ్య(32) వ్యవసాయ పనుల నిమిత్తం బావి వద్దకు వెళ్తున్న క్రమంలో ఎటివద్ద చేపల కొసం అమర్చిన విద్యుత్ తీగెలు కాలికి తగలడంతో అక్కడికక్కడే మృతిచెందాడన్నారు. మృతునికి భార్య, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు మరిపెడ పోలీసులు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## డంపింగ్‌యార్డు తరలించాలి

మహబూబాద్(మరిపెడ),మార్చి5,ప్రభాతవార్త



మున్సిపాలిటి కేంద్రంలోని కున్యాతండా గుట్టవద్ద ఏర్పాటు చేసిన డంపింగ్‌యార్డును మరోచోటకు మార్చాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్‌ను కోరడం జరిగిందని మండల కాంగ్రెస్ నాయకుడు బానోత్ వెంకన్న అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కున్యతండా సమీపంలో ఉన్న డంపింగ్‌యార్డు తండాకు ఆనుకొని ఉన్నందున దాని నుండి వచ్చే దుర్గంధం, పొగతో ప్రజలు వ్యాదుల బారిన పడుతున్నారన్నారు. దీనిపై కలెక్టర్‌కు పిర్యాదు చేయగా స్పందించిన కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించి డంపింగ్‌యార్డుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట బానోత్ రవి, నరేష్, రాజ్‌కుమార్, రవి, లింబా, దస్రా, ఆలూ, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

మహబూబాద్(కురవి),మార్చి5,ప్రభాతవార్త



కురవి ఆలయ చైర్మన్‌గా రవీందర్‌రెడ్డి మంగళవారం ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా తగు ఏర్పాటు చేస్తామన్నారు. విద్యుత్‌కు అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ అధికారులను కోరారు. అనంతరం ఆలయ ధర్మకర్తలుగా దొంగల జనార్ధన్‌రెడ్డి, సంజీవరెడ్డి, బాలగాని శ్రీనివాస్‌గౌడ్, చిన్నం గణేష్, కందుల ఉప్పలయ్య, బిక్షపతి, భక్ష, సక్రు, సోమ్లు, సత్యనారాయణ, ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, అర్చకులు విజయ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈవో సత్యనారాయణ, సిబ్బంది రవి తదితరులు ఉన్నారు.

## ముస్లిం కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,మార్చి5,ప్రభాతవార్త



మున్సిపాలిటి పరిధిలోని ఎన్‌జివోస్ కాలనీలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన నయీమ్ కుటుంబానికి మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జాతీయ బిసి సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు 50కేజిల బియ్యాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాటి మనిషి కష్టాల్లో ఉన్నప్పుడు ఆదుకోవడమే మానవ జన్మకు సార్ధకత అన్నారు. ఇతరులకు సహాయ పడడంలో అసలైన ఆనందం ఉందన్నారు. ఏది ఏమైనా నయీమ్ లాంటి మంచి మనసున్న మిత్రుడు భౌతికంగా మధ్య లేకపోవడం బాధాకరం అని అతని కుటుంబానికి సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు. మైనార్టీ నాయకులు జహిరుద్దిన్, అలీం, జియోద్దిన్, కరాటే ఖాజా, పింగ్రాల రాందాస్, బొమ్మరాజు కుమారస్వామి, వీరన్న, నయీమ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త



జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగులకు ఈ నెల 1వ తేదీన వేతనాలు విడుదల చేయడంతో మంగళవారం కలెక్టరేట్ ఆవరణలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఉద్యోగసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నలమాస శంకర్‌గౌడ్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర నాల్గవ తరగతి ఉద్యోగ సంఘం అధ్యక్షుడు గడ్డం జ్ఞానేశ్వర్, ప్రధాన కార్యదర్శి కొండూరు గంగాధర్‌ల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని, మొదటి తేదీన జీతాలు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గతంలో జీతం ఎప్పుడు వస్తుందో నని ఎదురుచూసేవారమని ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. గతంలో రావాల్సిన మూడు డిఏలు ఇవ్వాలని సందర్భంగా వారు కోరారు. టిఎన్‌జీ వో జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీను, దాసరి లక్ష్మి, వక్కల మురళీకృష్ణ, లక్ష్మి, లత, భాగ్య, పవిత్ర, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## వివాదాలువదిలి ప్రశాంత జీవితం గడపాలి

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:



ప్రస్తుతం మానసిక ఆందోళనలతో జీవితాలను గడుస్తున్న సమాజంలో వివాదాలను పెంచుకోకూడదని రాజీలతో మంచిని పెంచుకోవాలని గార్ల బయార్యరం సిఐ బి.రవికుమార్ సూచించారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఈనెల 16వ తేది వరకు జెఎఫ్‌సిఎం మహబూబాబాద్ కోర్టులో నేషనల్ లోక్‌అదాలత్ చేపడుతున్నట్లు ఆయన పెర్కొన్నారు. దీనిలో భాగంగా యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్నకేసులు, చీటింగ్, వివాహ బందానికి సంబందించిన, చిన్నచిన్న దొంగతనాల కేసులు, రాజీపడదగు కేసులలో ఇరువర్గాలు రాజీపడి కేసులను ముగించుకోవచ్చని గార్ల, బయ్యారం మండల పరిధికి సంబందించిన వారు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివాదాలు వద్దు రాజీలు ముద్దు రాజీలు ప్రతిఒక్కరికి ఆరోగ్యకరమని సూచిస్తు ఇందుకు ఫిర్యాదుదారుడు, నేరస్తులు తమ ఆధార్‌కార్డులతో జెఎఫ్‌సిఎం మహబూబాబాద్ కోర్టులో సంప్రదించాలని సిఐ సూచించారు.

మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలి

మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త



నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యు అన్నారు. మంగళవారం 2023-24బ్యాచ్ దేశి ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా రైతులు సాగుచేస్తున్న ఫామాయిల్ పంట సాగులో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వారికి వివరించాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న కొత్త విషయాలను రైతులకు తెలియజేయాలన్నారు. డీలర్ల ద్వారా రైతులకు మంచి జరిగేందుకు కృషిచేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిక్షణలో 40క్లాసులు, 80సెషన్స్, 8ఫీల్డ్ విజిట్‌ల ద్వారా డీలర్లకు అదునాతన విషాలను చెప్పినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మరియన్న, డివిజన్ వ్యవసాయ అధికారి లక్ష్మినారాయణ, మల్యాల విభాగం అధికారి మాలతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నరేందర్, డీలర్ల క్యాప్టన్ రవితోపాటు 40మంది డీలర్లు పాల్గొన్నారు.

## జీవో 58ప్రకారం వెంటనే పట్టాలు ఇవ్వాలి

మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త



అర్హులైన పేదలకు జీవో 58ప్రకారం ఇళ్ల పట్టాలు ఇవ్వాలని సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సూర్ణపు సోమయ్య డిమాండ్ చేశారు. మంగళవారం నాయకులతో కలసి తహశీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహశీల్దారకు సంబందింత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటి పరిధిలోని 22వ వార్డు మాణిక్యనగర్, బిబినగర్, 4వ వార్డులో నున్న నారాయణనగర్, జ్యోతిబసునగర్ కాలనీలో గత ప్రభుత్వంలో జీవో 58ప్రకారం ఆన్‌లైన్ చేసుకోగా అధికారులు సర్వే నిర్వహించి అర్హులను గుర్తించారని అయినా నేటి వరకు వారికి పట్టాలు అందలేదన్నారు. ఆయా కాలనీల్లో ఇంటి నెంబర్లు లేక పిల్లల సర్టిఫికెట్‌ల విషయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి ఇంటి పట్టాలు ఇవ్వాలని లేనియెడల పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, హేమనాయక్, తజ్జు, శ్రీనివాస్, ఉపేంద్ర, అనిత, కళావతి, రెహానా, రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## వలసకూలీల గుడారాల వద్దకు సైతం పోలీయోచుక్కలు

గార్ల, మార్చి5 ప్రభాతవార్త:

బతుకుతెరువు కొరకు వలస వచ్చిన వలసకూలీలు పొలాలలో వేసుకున్న గుడారాలకు సైతం నోడల్ వైద్యాధికారి డాక్టర్ రాజ్‌కుమార్ జాదవ్ వైద్యసిబ్బందితో వెళ్ళి పిల్లకు పల్స్‌పోలియో చుక్కలు అందించి వారి సహృదయంతో కృతజ్ఞతలు అందుకున్నారు. ఈనెల3 ఆదివారం నిర్వహించిన జాతీయ పల్స్‌పోలీయో కార్యక్రమంలో భాగంగా 96శాతం పూర్తిచేసుకొని 100శాతం పూర్తిచేయాలని 4, 5వ తేదిలలో ఇంటింటి, అందని పిల్లల వద్దకు వెళ్ళి పోలియో చుక్కలు వేసినట్లు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ తెలిపారు. పొట్టకూటి కోసం గ్రామాలు తిరుగుతూ సర్కస్ నిర్వహిస్తున్న సంచార జాతుల వారి నివాసగుడారాల వదకు వెళ్ళి వారిపిల్లలకు పోలియో చుక్కలు వేసినట్లు, ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమం ద్వారా నూటికి నూరు శాతం వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. వ్యాక్సినేషన్ విజయవంతానికి కృషి చేసిన వైద్యసిబ్బందికి, సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# సన్న బియ్యం పేరుతో మోసం

## దొడ్డు బియ్యం అంటగట్టి ఫరార్

*గూడూరు, మార్చి 05, (ప్రభాతవార్త)*



తక్కువ ధరకే నాణ్యమైన సన్న బియ్యం అమ్ముతున్నామని చెప్పి దొడ్డు బియ్యం అంటగట్టి బయటపడ్డ ఘరానా మోసగాళ్ల వ్యవహారం మండలంలో వెలుగు చూసింది. బియ్యం అమ్మేందుకు వచ్చిన వారి మాటలు నమ్మి వాటిని ఖరీదు చేసిన వ్యక్తి ఆ తర్వాత బస్తాలు ఇప్పి చూసి నివ్వెరపోయాడు. రేషన్ షాపుల్లో ఇచ్చే దొడ్డుబియ్యం బస్తాల్లో దర్శనమివ్వడంతో కంగు తిన్నాడు. తాను పని కొరకు వెళ్లిన ప్రాంతంలో బియ్యం అమ్మడానికి వచ్చిన వారి నుండి వాటిని కొని కొద్దిసేపటి తర్వాత చూస్తే ఈ మోసం బయటపడింది. వివరాలిలా ఉన్నాయి. గూడూరు పట్టణంలోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ యువకుడు మంగళవారం మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో పని కోసం వెళ్లాడు. అక్కడి ఓ ద్విచక్రవాహనంపై బియ్యం బస్తాలతో చేరుకున్న ఇద్దరు వ్యక్తులు తక్కువ ధరకే సన్న బియ్యం అమ్ముతున్నామని చెప్పి నమ్మబలికారు. తెలివిగా సీకులతో తీసిన సన్నబియ్యం చూపించి బస్తాలలో ఉన్నవి సన్నబియ్యమేననే విధంగా నమ్మించారు. 25 కేజీల బస్తా స్థానిక మార్కెట్ విలువ కన్నా రూ.200 తక్కువ ధరకు చెప్పడంతో క్వింటా బియ్యం (నాలుగు బస్తాలు) ఖరీదు చేసి డబ్బులు ముట్టజెప్పారు. బియ్యం అమ్మిన వ్యక్తులు అక్కడి నుండి వెళ్లిపోయిన కొద్దిసేపటి తర్వాత బస్తాలు విప్పి చూసిన సదరు యువకుడితో పాటు అక్కడే ఉన్న వారు ఒక్కసారిగా కంగు తిన్నారు. బస్తాల్లో సన్న బియ్యంకు బదులుగా ముక్కిపోయిన దొడ్డుబియ్యం ఉండడంతో అవాక్కయ్యారు. జరిగిన మోసం తెలుసుకునేలోగానే బియ్యాన్ని అంటగట్టినవారు అక్కడి నుండి వెళ్లిపోయారు. ఆ తర్వాత గ్రామంలో వారి ఆచూకి కోసం వెతికినా కనిపించకపోవడంతో చేసేదేమీలేక మిన్నకుండిపోయారు. గ్రామాల్లోకి సన్న బియ్యం అమ్ముతున్నామంటూ వచ్చే వాళ్లను నమ్మవద్దని, తాము మోసపోయినట్లుగా వేరేవాళ్లు కూడా మోసపోవద్దని సదరు యువకుడు కోరాడు. సన్న బియ్యం పేరుతో దొడ్డుబియ్యం అంటగట్టి బయటపడ్డ సదరు వ్యక్తులు ఇలా ఇంకెంతమందిని మోసం చేసి ఉంటారోనని పలువురు చర్చించుకుంటున్నారు.

# నేరాలు-దారుణాలు

## గుడుంబా తయారి స్థావరాలపై పోలీసు దాడి

*ఆత్మకూరు మార్చి ప్రభాతవార్త*




గుడుంబా తయారి కేంద్రాలపై ఆత్మకూరు పోలీసు దాడులు పనేండు వందల లీటర్ల గుడుంబా, పానకం ధ్వంసం అక్రమంగా గుడుంబా తయారు చేస్తున్న స్థావరాల పై మంగళవార ఆత్మకూరు సిఐ సంతోష్ ఆధ్వర్యంలో దాడిలు నిర్వహించారు. సిఐ సంతోష్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్మకూరు మండలంలోని పెంచికలపేట గ్రామ శివారులో గుట్టల్లో గుడుంబా తయారు చేస్తున్నట్లు పక్క సమాచారంతో పోలీసు సిబ్బందితో గుడుంబా తయారి కేంద్రాలకు వెళ్లి గుడుంబా తయారి సమాగ్రీని ధ్వంసం చేసి తయారు చేస్తున్న నిందితులను అదుపులోనికి తీసుకోని కేసు నమోదు చేసినట్లు సిఐ సంతోష్ తెలిపారు.

# వెలుగు జిలుగుల మధ్య శివాలయం

## నేటి నుండే మహాశివరాత్రి ఉత్సవాలు

*గూడూరు, మార్చి 5, ప్రభాతవార్త*

గూడూరులోని కాకతీయుల కాలం నాటి సనాతన శివాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణకు సర్వం సిద్ధం చేసారు. ఈనెల 6 నుండి 8 వరకు మూడు రోజుల పాటు ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఆలయ ప్రాంగణాన్ని ఈ ఉత్సవాల నిర్వహణ కొరకు సిద్ధం చేసారు. రంగు రంగుల విద్యుత్‌దీపాలతో గుడి ప్రాంగణాన్ని అలంకరించారు. తొలిరోజు ఉదయం సుప్రభాత సేవతో ఉత్సవాలను ప్రారంభిస్తారు. ఆ తర్వాత మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, పంచగవ్య పాశనం, అఖండ ప్రజ్వలన, రక్షాబంధనం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠ, గణపతి, రుద్రహోమాలతో ఆ రోజంతా ఆలయ ప్రాంగణంలో శివనామస్మరణ ప్రతిధ్వనించనుంది. ఆ తెల్లవారి 7న ఉదయం నుండి సాయంత్రం వరకు శైవతారాధ్యసేన, మూర్తి దేవతాభిషేకాలు, రుద్ర, చండీ, నవగ్రహ, యోగినీభైరవి హోమాలు, మహాపూజారాధనలను పురోహితులు నిర్వహిస్తారని కమిటీ ప్రతినిధులు తెలిపారు. అదే విధంగా ఈనెల 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆరోజు తెల్లవారుజాము నుండే భక్తుల దర్శనార్థం ఆలయాన్ని తెరిచి ఉంచి శివలింగానికి అభిషేకాలు నిర్వహిస్తారు. రోజంతా ప్రత్యేక పూజల నిర్వహణ అనంతరం సాయంత్రం శివపార్వతుల కళ్యాణోత్సవంలో భాగంగా ముందుగా ఎదుర్కోళ్ల వేడుక నిర్వహించి రాత్రి 8 గంటలకు ఆలయ ప్రాంగణంలోని కళ్యాణమండపంపై కళ్యాణోత్సవ వేడుక కన్నుల పండుగగా నిర్వహిస్తారు. ఆ తర్వాత భక్తులను ఎంతగానో ఆకట్టుకునే ఆలయ కావరి వీరభద్ర హెచ్చరిక విన్యాసాలు, లింగోద్భవ వేడుక, రుద్రాభిషేకాలు అర్ధరాత్రి దాటేంతవరకు కొనసాగుతాయి. ఈ ఉత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమిటీ ప్రతినిధులు విజ్ఞప్తి చేసారు.



## శివాలయ కమిటీ చైర్మన్‌గా మడుగూరి ప్రసాద్

*ఏటూర్‌నాగారం, మార్చి 05, ప్రభాతవార్త:*



స్థానిక శ్రీ ఉమా రామ లింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఏటూర్‌నాగారానికి చెందిన మడుగూరి ప్రసాద్ నియమితులైనట్లు దేవాదయ శాఖ కమిషనర్ వి. అనీల్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రసాద్‌తో పాటు ఆలయ కమిటీ డైరెక్టర్లుగా వలస తరుపతి, దుర్గం కొమురయ్య, సోమందపు నర్సింహులు, పెద్ద బోయిన అర్జున్, చెన్నం లాలమ్మ, ఇర్సవడ్ల పూర్ణ చందర్, ఇరవేణి రామలాల్, కర్ల అరుణ, కటుకూరి రాధిక, గార పోషాలు నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ప్రసాద్ మాట్లాడుతూ నా పై నమ్మకముంచి ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యేందుకు సహకరించిన పంచాయతీ రాజ్ మరియు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు మరియు జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఆలయ కమిటీ చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు ఆలయ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని అన్నారు.

## విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి

*నూతనకల్,5మార్చి,ప్రభాతవార్త:*

విద్యార్థులు భవిష్యత్తుపై ఆసక్తిని పెంచుకొని ఏకాగ్రతతో చదవాలని,కష్టపడి కాకుండా ఇష్టంతో చదివి పదవతరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించాలని మండల పరిధిలోని పెదనెమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.శివయ్య అన్నారు.మంగళవారం కొత్త తండా గ్రామస్తుడు బానోతు శ్రీనునాయక్ పాఠశాలలోని 27మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు,పెన్నులు బహుకరించడంతోపాటు విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. దాత శ్రీను నాయక్‌ను ప్రధానోపాధ్యాయులుశివయ్యతోపాటు సిబ్బంది సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉమారాణి,కవిత, ఉప్పయ్య నాయక్,వెంకయ్య,పద్మావతి, మంజుల,శ్రీదేవి,సిఆర్పి రవీందర్, విద్యార్థిని విద్యార్థులు,పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం స్వాధీనం

*తిప్పరారం,5మార్చి,ప్రభాతవార్త:*

ప్రజా పంపిణి వ్యవస్థద్వారా పేదలకు అందవలసిన ప్రభుత్వ రేషన్ పక్కదారి పడుతున్న ఘటన మంగళవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శ్రీనివాస మోడ్రన్ రైస్‌మిల్లులో అక్రమంగా నిల్వ ఉంచినట్లు సమాచారం తెలుసుకుని,తమ సిబ్బందితో ఆ స్థలానికి వెళ్లి 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.ఈ మేరకు మిల్లుకు, గుమస్తా యాదయ్యపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.అనంతరం మాట్లాడుతూరేషన్ బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రజలందరూ సహకరించాలని,అలాంటి సంఘటనలు జరిగినట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.



# దొడ్డి కొమురయ్య విగ్రహం ఆవిష్కరణ

## -ఆవిష్కరించిన ఎమ్మెల్యేలు సామేలు,బీర్ల

*గుండాల,ప్రభాతవార్త:*

మోత్కూరు మండల కేంద్రంలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం స్వేచ్ఛ స్వాతంత్రం ఇవ్వడం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణకు ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ.. తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో దొడ్డి కొమురయ్య త్యాగం ఎంతో గొప్పదని, ఆయన చరిత్ర చిరస్మరణీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యువ చైతన్య సమితి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె నర్సింహ, ఉపాధ్యక్షుడు కుండే వెంకటేష్, సహాయ కార్యదర్శి చిగుళ్ళ శ్రీను, కొల్లు రమేష్, జిల్లా ఉపాధ్యక్షుడు నోముల వెంకన్న, జిల్లా కార్యదర్శి దెండే యాదగిరి, బండ లింగయ్య మండల అధ్యక్షుడు అరిగె సాయిలు తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



బిజెపి ఆధ్వర్యంలో శక్తి వందన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆద్వర్యంలో బిజెపి కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపిరాష్ట్రకార్యవర్గ సభ్యురాలు బోగ శ్రావణిమాట్లాడుతూ దేశంలో మహిళలంతా కమలంతో జోడు కట్టి మరొక్కసారి ప్రధాని మోడిని గెలిపించుకుంటారాని గత పది సం.లలో మోడి యొక్క సంక్షేమ పథకాలు పేద ప్రజలకు వరాలుగా మారాయని ప్రతి కుటుంబానికి ఉజ్వల పథకం కింద ఉచిత గ్యాస్ కనెక్షన్‌లు ప్రతి పేద ఇంటికి శాశ్వత మరుగుదొడ్డి నిర్మాణాలు, ప్రధాని అవాస్ యోజన పథకం ద్వారా నాలుగు కోట్ల పైన ఇండ్లు, ఆయుష్మాన్ భారత్‌తో రూ.5లక్షల భీమా పథకం, ఉచిత రేషన్ సుకన్య సమృద్ధి యోజన ద్వారా, చట్ట సభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ వందలాది సంక్షేమ పథకాలను అమలు పరచారాని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్‌గౌడ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు దొనికల నవీన్, నాయకులు సదాశివ్, చెట్లపల్లి మీనా, మద్దెల లావణ్య, నాగేష్, లక్ష్మణ్, విజయ్, రమేష్ యాదవ్, గౌతమ్, అజయ్, శ్రీకాంత్, విజయ్, అనిల్, రాజరెడ్డి, లింగేశ్వర్, రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ పోలీస్ అధికారులతో కలసి సభ ఏర్పాట్లను పరిశీలించిన జువ్వాడి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



నేడు కోరుట్ల నియోజకవర్గం మల్లాపూర్ మండలంలోని ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు అధ్యక్షతన ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిలు సభ్యులుగా ఉన్న శాసనసభ సంఘం పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ నాయకులు కొమొరెడ్డి కరంచంద్, రెవెన్యూ డివిజన్ అధికారి ఎన్.శ్రీనివాస్, మల్లాపూర్ మండల రెవెన్యూ అధికారి వీర్‌సింగ్, ఎస్సై కిరన్‌కుమార్‌లతో కలిసి మంగళవారం సమీక్షించారు. వేసవి కాలం దృష్టా య రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను జువ్వాడి కోరారు.

# గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరి మృతి

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధి గ్రామమైన మూడు బొమ్మల మేడిపల్లి వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టడంతో ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలం గుత్పే గ్రామానికి చెందిన ఎర్ర లింగన్న(50) అనే వ్యక్తి జగిత్యాలలోని తన మేనత్త ఇంటికి తన ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మూడు బొమ్మల మేడిపల్లి వద్ద ఏదో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుమారుడు మనోహర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఐటి శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పర్యటనను విజయవంతం చేయండి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఐటి శాఖ మంత్రి, షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కమిటి చైర్మెన్ దుద్దిల్ల శ్రీధర్‌బాబు, శాసనమండలి సభ్యులు తాటిపర్తి జీవన్‌రెడ్డిలు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన పునరుద్ధరణ హామీ పరిశీలన కొరకై నేడు మధ్యాహ్నం 12గం.లకు విచ్చేయనున్న తరుణంలో చెరుకు రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సూచనలు కమిటికి నివేదించాలని టిపిపిసి నాయకుడు, మాజీ సర్పంచ్ కొమొరెడ్డి లింగారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో బండలింగాపూర్ మాజీ ఉపసర్పంచ్ గంగోని బాలయ్య, చెరుకు రైతులు మల్లేస్‌యాదవ్, బాజిరెడ్డి, గంగారాం, ప్రతాప్‌నాయక్, మధునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతో పాటు పోటీ పరీక్షల్లో పాల్గొనాలి

-ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



విద్యార్థులు చదువుతో పాటు పలు రకాల పోటీ పరీక్షల్లో పాల్గొంటే ఎంతో ఉపయోగకరమని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్‌పల్లి మండలం ఆత్మకూర్ గ్రామానికి చెందిన బండి మణిచంద్ ఇటీవల జిల్లా స్థాయిలో జరిగిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి అందుకోగా...మంగళవారం ఆత్మకూర్‌లో మణిచంద్‌ను ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు. పర్యావరణ పరిరక్షణ అంశంపై గత సం. సెప్టెంబర్‌లో నిర్వహించిన వ్యాసరచన పోటీ ఫలితాలను బుధవారం ప్రకటించిన నేపథ్యంలో...మెట్‌పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బిఎ తృతీయ సం. చదువుతున్న మణిచంద్ మండల స్థాయిలో ప్రథమ బహుమతితో పాటు కళాశాల స్థాయిలో కూడా ప్రథమ బహుమతిని అందుకుని, యాదవ సంఘం సభ్యులు, పలువురిచే ప్రశంసలు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తుమ్మల పుష్ప, తాజా మాజీ సర ్పంచ్ చౌట్‌పల్లి లావణ్య అంజయ్య, నాయకులు బండ రాజేంధర్, లక్కం మహిపాల్, బండ శ్రీను, కసాడి తిరుపతి, చౌట్‌పల్లి మల్లేష్, సత్యనారాయణ, లక్కం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# జాతర ముగింపు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి జాతర ముగింపు ఉత్సవాల్లో కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటి సభ్యులు ఒగ్గు డోలు, వాయిద్యాలతో ఆలయం వరకు తీసుకువెళ్ళడం జరిగింది. తదనంతరం ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాదవ, కురుమ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

-ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ తెలిపారు. మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, జగ్గాసాగర్, ఆత్మకూర్, మెట్లచిట్టాపూర్, విట్టంపేట్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను మంగళవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు. ఆయన వెంట ఎంపిపి మారు సాయిరెడ్డి, నాయకులు, ఉపాధ్యాయులున్నారు.

# సీసీ రోడ్ పనులు ప్రారంభం

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ఎదులపూర్‌లో రూ.5 లక్షల ఎన్ ఆర్ ఈజీస్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావుకు మాజీ ఎంపీపీ గోపగాని సారయ్యగౌడ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అల్లం రాజయ్య,నాయకులు అనుస మోహన్‌రెడ్డి,తాళ్లపల్లి మొగిలి,అరకటి సదయ్య,జక్కుల కొమురయ్య,అల్లం కుమారస్వామి,రాణవేణ రవీందర్,గొర్ల కిరణ్,అక్కల సతీష్,చొప్పరి మల్లేష్,అల్లం కుమార్,తోట కుమార్,తోట శ్రీధర్,తదితరులు పాల్గొన్నారు.

# గృహ జ్యోతి పథకం నిరుపేదలకు వరం

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన గృహ జ్యోతి పథకం నిరుపేదలకు వరం లాంటిదని చందుర్తి సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస రావు అన్నారు. మంగళవారం చందుర్తి మండల కేంద్రంలో గృహ జ్యోతి పథకాన్ని ఆయన ప్రారంభించారు.200 యూనిట్ల లోపు ఉచితంగా విద్యుత్ అందిస్తుందని అన్నారు

# 12న హైదరాబాదులో జరిగే ఉద్యమకారుల కృతజ్ఞత సభకు తరలిరండి

ఎలిగేడు,ప్రభాతవార్త :




మార్చి 12న హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే తెలంగాణ ఉద్యమకారుల కృతజ్ఞతా సభకు ఉద్యమకారులు తరలిరావాలని ఉద్యమకారుల పురం మండల అధ్యక్షుడు బింగి రాజు అన్నారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే 250 గజాల ఇంటి స్థలాల ఇచ్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞత సభకు మండలంలోని తెలంగాణ ఉద్యమకారులు తరలిరావాలన్నారు. ఈ సమావేశంలో కవ్వంపల్లి శ్రవణ్, కవ్వంపల్లి రాము,బంగ్లా శ్రీనివాస్,ఇరుకుల్లా రవి,ముంజంపల్లి లక్ష్మణ్, మద్దెల సంజీవ్,యాసాల శ్రీనివాసులు పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల పంపిణీ

ఎలిగేడు,ప్రభాతవార్త :

ఆవులకు,గేదెలకు ఎడ్లకు గాలికుంటు వ్యాధి రాకుండా ప్రభుత్వం



ఉచితంగా అందిస్తున్న గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను పంపిణీ చేసినట్లు ఎలిగేడు పశు వైద్యాధికారి ఝాన్సీ తెలిపారు. రాములపల్లెలో 134 పశువులకు ,నారాయణపల్లె గ్రామంలో 143 పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు వేశామన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సర్జన్ శంకర్,రైతులు పాల్గొన్నారు.

# సిపిఐ నేత బుర్ర కొండయ్య ఇకలేరు

ఎలిగేడు,ప్రభాతవార్త :



పదేవర్గల కోసం కమ్యూనిస్టు పార్టీలో చేరి బడుగులకు అండగా ఎన్నో పోరాటాలు చేసిన ఎలిగేడు మండల కేంద్రానికి చెందిన బుర్ర కొండయ్యగౌడ్ 86 అనారోగ్యంతో సోమవారం కన్నుముశారు. ఎలిగేడులో ఉన్న దేశాయ్ భూములను దళితులకు ఇప్పించడంలో బుర్ర పోరాటం మరువలేనిది ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎక్కడ భూ పోరాటాలు జరిగిన అక్కడ బుర్ర కొండయ్య పాల్గొని పోరాటం చేసేవారు గౌడ జన హక్కుల పోరాట సమితిని స్థాపించి గీతా కార్మికుల సంక్షేమం కోసం భూ పోరాటాల కోసం పోలీసులచే లాఠీ దెబ్బలు తిన్న పోరాటాలను ఆ పని వ్యక్తి బుర్ర కొండయ్య,ఇందుర్తి మాజీ ఎమ్మెల్యే దేశిని చిన్న మల్లయ్య,ధర్మబిక్షం సహచరుడుగా రజాకార్లకు వ్యతిరేకంగా అలుపెరుగని పోరాటం చేశారు. ాహన్‌రావు,జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుకలు మృతికి సంతాపం తెలియజేశారు. బుర్ర కొండయ్య కొడుకు బుర్ర వీరస్వామిగౌడ్ ప్రస్తుతం ఎలిగేడు మండల పరిషత్ వైస్ ఎంపీపీగా కొనసాగుతున్నాడు. అభిమానులు,గ్రామస్థులు కన్నీళ్ళ మధ్య అంత్యక్రియలు నిర్వహించారు.

# రాజకీయాలకు అతీతంగా సంక్షేమపథకాలు



మొదటి పేజి తరువాయి :

మున్సిపాలిటి కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ ఆధ్వర్యంలో జరిగిన సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామిల న్నింటిని దశలవారిగా ప్రాధాన్యత క్రమంలో అమలు చేస్తున్నా మన్నారు. ఇప్పటికే నాలుగు గ్యారెంటిలు అమలు చేశామన్నారు. మిగిలిన రెండు త్వరలో పూర్తిచేస్తామని హామి ఇచ్చారు. త్వరలో జరుగనున్న పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రతి ఒక్క కార్యకర్త ఒ యుద్ధ సైనికుల్లా పనిచేసి పార్టీని విజయతీరాలకు చేర్చాలన్నారు. ప్రతి కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. ప్రజల్లో కాంగ్రెస్‌పార్టీ పట్ల విశ్వాసం ఉందని బిఆర్ఎస్‌పై నమ్మకం పోయిందన్నారు.



బిఆర్ఎస్ పార్టీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క ఎంపి సీటు కూడా గెలుచుకోలేరన్నారు. తెలంగాణ ప్రజలే కాంగ్రెస్ పార్టీకి కొండంత అండ అన్నారు. ఈ సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్, మాజీ ఎంపి పోరిక బలరాంనాయక్, నాయకులు రఘువీరారెడ్డి, వీరభద్రం, రాజు, రంగారెడ్డి, కృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి, రాధ, జయభాయ్, బట్టునాయక్, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు పథకాలు అందించాలి

## -వీడియో కాన్ఫరెన్స్‌లో విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి



మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త

ప్రజాపాలనలో ధరఖాస్తు చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్‌శాఖ కార్యదర్శి ఎస్.ఏ.ఎం రిజ్వి అన్నారు. మంగళవారం హైద్రాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయా జిల్లాల కలెక్టర్‌లతో మాట్లాడుతూ ప్రతి ఎంపిడివో, మున్సిపల్ వార్డు కార్యాల యాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రజా పాలన సాఫ్ట్‌వేర్ పనితీరుపై సిబ్బందికి క్షేత్రస్థాయి శిక్షణ అందించా లన్నారు. ప్రజాపాలన ధరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేశామని తెల్లరేషన్ కార్డు వివరాలు, ఆధార్‌కార్డు వివరాలు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటర్ నెంబర్ వివరాలు లింకు ఉన్న ధరఖాస్తు దారులకు ఇప్పటికే ప్రభుత్వం రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకాలు అందజేస్తున్నట్లు తెలిపారు. పథకాలు అమలుకాని లబ్ధిదారులు తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, గ్యాస్ కనెక్షన్ నెంబర్, విద్యుత్ మీటరు నెంబర్‌లతో ప్రజాపాలన సేవా కేంద్రాల వద్దకు వచ్చి నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రజాపాలన సేవా కేంద్రాలలో అవసరమైన మేర ధరఖాస్తులు అందుబాటులో ఉండాలని ప్రజాపాలన సేవా కేంద్రాలపై విస్తృత ప్రచారం కల్పించాలని, సేవా కేంద్రాల్లో విధుల నిర్వహణ, సాఫ్ట్‌వేర్‌లో వివరాల నమోదుపై క్షేత్రస్థాయి సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని కలెక్టర్‌లకు సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ జిల్లా అధికారులతో మాట్లాడుతూ ఎంపిడివో, మున్సిపల్ కార్యాలయాలలో ప్రజాపాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సేవా కేంద్రాలలో గృహజ్యోతి, మహాలక్ష్మి పథకాలలో ఏదైనా తప్పులు ఉన్నచో రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, విద్యుత్‌బిల్, గ్యాస్‌బుక్ నెంబర్లను సేవా కేంద్రాలలో సరిచేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్, డిర్డివో పురుషోత్తం, డిపిఓ హరిప్రసాద్, డిప్యూటి సీఈవో నర్మద, మున్సిపల్ కమీషనర్ రవీందర్, డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ నరేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎంపిడివో,మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవ కేంద్రాలు ఏర్పాటు



ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:

ప్రజాపాలనలో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులలో మహాలక్ష్మి, గృహజ్యోతి పథకాలకు సంబంధించిన సరైన వివరాలను నమోదు చేసేందుకు ఎంపిడివో,మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.ప్రజా పాలన సేవ కేంద్రాలలో లబ్ధిదారుల పూర్తి వివరాలను ఆపరేటర్లు నమోదు చేసే విధంగా చర్యలు చేపట్టలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని ఎంపిడివోలు, జీడబ్ల్యూఎంసీ,పరకాల పురపాలక శాఖ అధికారులతో మహాలక్ష్మి పథకంలో భాగంగా గ్యాస్, గృహజ్యోతి పథకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రజలు ఏవైనా వివరాలు ఇవ్వనట్లయితే వాటిని సరిచేసుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రాలలో ప్రజల నుండి వచ్చే వివరాలు ఏ విధంగా నమోదు చేయాలనే అంశంపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకానికి సంబంధించి గ్యాస్ కనెక్షన్‌నెంబర్, గృహ జ్యోతి సంబంధించిన విద్యుత్ మీటర్ నెంబర్‌తో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు పూర్తి వివరాలు ప్రజా పాలన దరఖాస్తులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, జడ్పి సీఈవో విద్యాలత, డిపిఓ లక్ష్మి రమాకాంత్, డిఆర్డీఓ నాగ పద్మజ, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, పరకాల పురపాలక శాఖ కమీషనర్ నరసింహా, ఎంపీడీవోలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు

దుగ్గొండి, మార్చి 5, ప్రభాతవార్త

విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతే ఉత్తమ ఫలితాలు వస్తాయని ప్రధానోపాధ్యాయుడు ఎలగొండ రామస్వామి అన్నారు.మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్లో మంగళవారం జిల్లా స్థాయిలో ఫైనాన్షియల్ లీటరఫీ వారోత్సవాల్లో భాగంగా వ్యాసరచన పోటీలు స్లొగన్ రైటింగ్‌ను నిర్వహించారు.ఈ పాఠశాల విద్యార్థిని కె.ధరణి జిల్లా స్థాయికి ఎంపికైంది అన్నారు.ఈ విద్యార్థినికి లీడ్ బ్యాంకు రెండు వేల రూపాయలు ప్రైజ్ మనీ ప్రకటించారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, సుశీల, సంధ్యారాణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకానికి ధరఖాస్తుల ఆహ్వానం

మహబూబాబాద్,మార్చి5,ప్రభాతవార్త



అంబేద్కర్ ఓవర్సిస్ విద్యానిధి పథకానికి ఎస్.సి విద్యార్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వా నిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. మంగళ వారం కలెక్టర్ మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వం విదేశి విద్యాల యాల్లో విద్యను అభ్య సించడానికి అంబేద్కార్ ఓవర్సిస్ విద్యానిధి పథకం ద్వారా ఎస్.సి విద్యార్థులకు రూ.20లక్షల స్కాలర్‌షిప్ అందించుటకు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 31లోగా ధరఖాస్తు చేసుకో వాలన్నారు. అర్హులైన విద్యార్థులు డబ్లూడబ్ల్యూడబ్ల్యూ.తెలంగాణ.ఈపాస్.సిజిజి.గౌ.ఇన్‌లో ధరఖాస్తు చసుకొని నిర్థిష్టమైన డాక్యుమెంట్లతో ధరఖాస్తు ఫారాలను జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కార్యాలయంలో అందజేయా లన్నారు. పూర్తి వివరాలకు 9849943887, 9440120620 నెంబర్లను సంప్రదించాలన్నారు.

# హస్పిటల్ పనులను జల్ది కంప్లిట్ చేయాలి

## జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

మట్టేవాడ, కలెక్టరేట్,ప్రభాతవార్త



సూపర్ స్పెషాలిటి హస్పిటల్ నిర్మాణ పనుల్లో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కలెక్టర్ పి,ి ప్రావిణ్య అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ మెడికల్ ఎడ్యుకేషన్ డైరెకటర్ డా,,ఎన్ వాణితో కలసి వరంగల్ నగరంలో కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటి హస్పిటల్ పనుల పురోగతిని అధికారలతో సమీక్షలో అడిషనల్ డి ఎం ఈ శివరాంప్రసాద్, కాళోజి నాయణరావు హెల్త్ యూనివర్సిటి విసి డాక్టర్ కరుణాకర్ చంద్రశేఖర్,మోహన్‌దాస్,ఆర్ అండ్ బి ఎస్ఈ నాగేంద్ర, ఈఈ జితేందర్‌రెడ్డి సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్పలో శివరాత్రికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి

## 8 నుండి 10 వరకు శిరాత్రి ఉత్సవాలు

## త్రాగునీరు, వైద్యం సాదుపాయం కల్పించాలి

## భక్తులకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు

## ములుగు జిల్లా పరిపాలనాధికారి ఇలా త్రిపాఠి

ములుగు, మార్చి 5, ప్రభాతవార్త :

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రఖ్యాతి చెందిన రామప్ప దేవాలయాన్ని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం సందర్శించారు. ఈ నెల 8 వ తేదీ నుండి 10 వ తేదీ వరకు జరిగే వహ శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను ఈ సందర్భంగా ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయంలో మూడు రోజుల పాటు మహా శివరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపాలని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రామప్ప దేవాలయానికి వచ్చే భక్తులకు త్రాగునీరు, వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించాలని తెలిపారు. శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు హనుమకొండ, ములుగు, పరకాల కేంద్రాల నుండి రామప్ప దేవాలయం వరకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సబ్ ఇన్స్‌పెక్టర్ చల్ల రాజు, ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ తదితరులు ఉన్నారు.

